ఉభయగోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్ 7

'ఈవీ'ధంగా పరుగులు! 6

సాగునీటి కాలువల పనులకు.. మోక్షం



ఇటీవల వరదలకు ఏలేరు కాలువకు పడిన గండ్లు

- గత వైసీపీ పాలనలో నిర్లక్ష్యం
- డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చొరవతో నిధుల విడుదల
- 2023 మిచాంగ్ తుఫాన్ పనుల కోసం రూ.8.97కోట్లు
- ఏలేరు వరదల పనులకు మరో రూ.5.97కోట్లు

పిఠాపురం/గొల్లప్రోలు, అక్టోబరు 20: గత వైసీపీ పాలనలో నిర్వీర్యమైన సాగునీటి వ్యవస్థకు మోక్షం లభించనుంది. గతేడాది మిచాంగ్ తుఫాన్‌తో చిన్నాభిన్నమైన పంటకాలువల మరమ్మతులకు, ఏలేరు వరదల కారణంగా కాలువలకు పడిన గండ్లు, బలహీనంగా మారిన గట్లు పటిష్ఠపరిచేందుకు నిధులు విడుదలయ్యాయి. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చొరవతో జిల్లాలో ఈ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ పనులు పూర్తయితే వచ్చే రబీ, ఖరీఫ్ సీజన్‌లకు రైతుల సాగునీటి ఇబ్బందులు తీరనున్నాయి.

సాగునీటి కాలువల నిర్వహణను గత ప్రభుత్వం గాలికి వదిలేసింది. పంటకాలువలు, రెగ్యులేటర్లు, కళింగల్స్ తదితరాలకు మరమ్మతులు నిర్వహించలేదు. దీంతో రైతులు సాగునీటి సరఫరాలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 2023లో వచ్చిన మిచాంగ్ తుఫాన్ ప్రభావానికి పంటకాలువల వ్యవస్థ చిన్నాభిన్నమైంది. పలుచోట్ల కాలువలు దెబ్బతిన్నాయి. కాలువల్లో పూడికలు పేరుకుపోయాయి. వీటికి మరమ్మతులు నిర్వహించడంతోపాటు చేపట్టాల్సిన 288 పనులను గుర్తించి ఇరిగేషన్ అధికారులు అప్పటి వైసీపీ ప్రభుత్వానికి నివేదికలు పంపారు. నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. దీనితో సక్రమంగా సాగునీరు అందక రైతులు ఇక్కట్లకు గురయ్యారు. ఇటీవల ఏలేరు, సుద్దగడ్డ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించేందుకు వచ్చిన డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ దృష్టికి ఇరిగేషన్ అధికారులు తీసుకువెళ్లారు. దీనిపై ఆయన అమరావతిలో ఇరిగేషన్ ఉన్నతాధికారులతో సమావేశమై అత్యవసరంగా చేపట్టాల్సిన 39 పనులను గుర్తించారు. వీటికిగాను రూ.8.97కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. పిఠాపురం, కాకినాడ రూరల్, పెద్దాపురం, ప్రత్తిపాడు, రామచంద్రపురం, ముమ్మిడివరం పరిధిలో ఉన్న ఈ పనులను చేపట్టేందుకు టెండర్లు పిలిచి రెండు నెలల్లోగా పనులు పూర్తయ్యేలా చూడాలని పవన్ అధికారులను ఆదేశించారు.

ఏలేరు పరిధిలో పనులు కూడా

సెప్టెంబరు నెలలో వచ్చిన ఏలేరు వరదల కారణంగా పిఠాపురం, పెద్దాపురం, జగ్గంపేట, ప్రత్తిపాడు తదితర నియోజకవర్గాల్లో పంటకాలువలకు భారీగా గండ్లు పడ్డాయి. పలుచోట్ల కాలువలు కోతకు గురై గట్లు బలహీనంగా మారాయి. కళింగల్స్, స్లూయిస్‌లు, రెగ్యులేటర్లు దెబ్బతిన్నాయి. వీటికి సంబంధించి అత్యవసరంగా చేయాల్సిన 87 పనులను గుర్తించారు. వీటికి రూ.5.97కోట్లు అవసరమవుతాయని అంచనావేశారు. ఈసొమ్ములను కలెక్టర్‌వద్ద అందుబాటులో ఉన్న నిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సర్దుబాటు చేసి పనులకు టెండర్లు పిలవాలని పవన్ ఆదేశించారు.

కొత్త కార్డులొస్తున్నాయి

- రూపుమారనున్న రేషన్‌కార్డులు
- జగన్ ఫొటో స్థానంలో రాజముద్రతో పంపిణీకి సన్నాహాలు
- ఈఏడాది చివరినాటికి దాదాపు పూర్తయ్యే అవకాశం

పెద్దాపురం, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): తెల్లకార్డులు త్వరలో రూపుమారనున్నాయి. జగన్, రాజశేఖరరెడ్డి ఫొటోల స్థానంలో రాజముద్రతో ఉన్న కొత్త కార్డులను జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాల వారీగా కార్డుల వివరాలు సేకరించింది. గతంలో తెల్ల రేషన్ కార్డులపై రాజముద్రతోపాటు కుటుంబ సభ్యుల ఫొటోలు ఉండేవి. అప్పటి సీఎం జగన్ ప్రచార ఆర్భాటం కారణంగా వైసీపీ హయాంలో ప్రభుత్వం జారీ చేసే అన్ని పత్రాలపైనా తన ఫొటో వేసుకున్నారు. దీనికి అనుగుణంగానే గత ఐదేళ్లలో రేషన్ కార్డులతోపాటు జనన, మరణ, రిజిస్ట్రేషన్, పేదలకు ఇచ్చే ఇళ్ల పట్టాలు, కుల ధృవీకరణ ఇలా ప్రతి పత్రంపై జగన్ ఫొటోలు దర్శనమిచ్చేవి. కూటమి ప్రభుత్వం ఈ ఆర్భాటాలకు దూరంగా ఉంది. జగన్, వైఎస్ రాజశేఖరరెడ్డి ఫొటోలతో జారీచేసిన తెల్లకార్డులను పూర్తిగా తొలగించి కొత్తవాటిని లబ్ధిదారులకు అందించాలని యోచిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కార్డులను మార్చాల్సి ఉండటం, పెద్ద ఖర్చుతో కూడిన పనిని తాత్కాలికంగా బ్రేక్ వేసింది. ప్రస్తుతం 100 రోజుల పాలన పూర్తికావడంతో ఇటువంటి ఫొటోలతో జారీ చేసిన కార్డులను తొలగించి వాటి స్థానంలో రాజముద్రతో కూడిన కార్డులను జారీ చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం కాకినాడ జిల్లాలో 6,54,718 కార్డులు ఉన్నాయి. త్వరలో వీటిని పూర్తిగా తొలగించి వాటిస్థానంలో కొత్త కార్డులను అందించనున్నారు. ఈ ప్రక్రియ ఈఏడాది చివరి నాటికి దాదాపు పూర్తయ్యే అవకాశం ఉందని సివిల్ సప్లైస్ వర్గాలు చెబుతున్నారు.

27న టీటీసీ కోర్సు పరీక్షలు

కాకినాడ రూరల్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): ఈనెల 27న టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్సు (లోయర్‌గ్రేడ్ థియరీ) పరీక్షలు ఆదివారం ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకూ ఎంపిక చేసిన పరీక్షాకేంద్రాల్లో నిర్వహించనున్నట్లు డీఈవో పిల్లి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ హాల్ టికెట్‌తోపాటు అందుబాటులో ఉన్న ఆధార్, పాన్‌కార్డు, ఓటర్ ఐడీ లేదా డ్రైవింగ్ లైసెన్స్ ఏదైనా ప్రభుత్వం గుర్తించిన దాన్ని సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్‌కు చూపించాలని డీఈవో సూచించారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్‌లను www.bse.ap.gov.in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

టీడీపీ కార్యకర్తలపై దాడి కేసులో నిందితుల అరెస్టు

కాకినాడ క్రైం, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): ఈ నెల 15న వైసీపీ గూండాల చేతిలో తీవ్ర గాయాలపాలైన టీడీపీ కార్యకర్తలు సీరం చిన్న, కొండ్రు తాతారావు కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. చిన్న కన్నుకు తీవ్ర గాయం కావడంతో చిన్నాను మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖపట్నం ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి పంపగా అక్కడ అతడి కుడి కన్నును తొలగించారు, కాగా ఆ కేసులో నిందితులైన దాసరి సతీష్, పేర్ల దుర్గారావులను ఆదివారం రాత్రి అరెస్టు చేసినట్లు పోర్టు సీఐ సునీల్ కుమార్ తెలిపారు.

ముగిసిన రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలు 6

'చీప్' వచ్చేసింది



(కాకినాడ, ఆంధ్రజ్యోతి)

- మందుబాబులకు ఇక పండగే పండగ
- కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ.99కే చీప్‌లిక్కర్ వచ్చేసింది
- జిల్లాకు తాత్కాలికంగా 14,400 షాట్ విస్కీ నిబ్‌లు కేటాయింపు
- కొత్తస్టాకు కొరతతో ఒక్కో వైన్‌షాపునకు 100 వరకు సీసాలు

మందుబాబులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చీప్‌లిక్కర్ ఎట్టకేలకు వచ్చేసింది. గత జగన్ సర్కారు అత్యంత నాసిరకమైన చీప్ లిక్కర్‌ను రెట్టింపు ధరలకు విక్రయించి మందుబాబుల ను గుల్ల చేసేసింది. దీంతో ఎంతోమంది అనారోగ్యం పాలయ్యారు. ఈనేపథ్యంలో మందుబాబులకు తక్కువ ధరకే నాణ్యమైన చీప్ లిక్కర్ అందుబాటులోకి తెస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీనికితగ్గట్టుగా తాజాగా రూ.99కే నాణ్యమైన చీప్‌లిక్కర్‌ను విక్రయానికి అందుబాటులోకి తెచ్చింది. శనివారం నుంచి జిల్లావ్యాప్తంగా షాట్ విస్కీ పేరుతో రూ.99కే చీప్‌లిక్కర్ అమ్మకాలు ప్రారంభించారు. గత వైసీపీ సర్కారు చీప్‌లిక్కర్ ధరలను అమాంతం పెంచేసింది. రూ.90ది కాస్తా రూ.120కి పెంచి విక్రయాలు జరిపింది. అదికూడా ఊరుపేరు లేని అడ్మినరల్ అనే బ్రాండును విక్రయించి ఆపార్టీ పెద్దలు కోట్లకు కోట్లు సంపాదించారు. ఇది ఏమాత్రం తాగడానికి పనికిరాదని మందుబాబులు అనేకసార్లు గొడవ చేశారు. అయినా చేసేదిలేక అదే మందును తాగేవారు. మరికొన్ని అనామక సొంత బ్రాండ్లను సైతం రూ.130కే విక్రయించి మందుబాబుల జేబులు గుల్ల చేసేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం నాణ్యమైన చీప్‌లిక్కర్‌ను షాట్ విస్కీ కంపెనీ పేరుతో రంగంలోకి దించింది. రూ.99కే దీన్ని వైన్‌షాపుల్లో విక్రయించనుంది. ప్రస్తుతం కొత్త మద్యం దుకాణాలకు పూర్తిస్థాయి మద్యం సరఫరా జరగడంలేదు. దీంతో కొత్త చీప్‌లిక్కర్ త్వరలో భారీగా అందుబాటులోకి రానుంది. ఈనేపథ్యంలో తాత్కాలికంగా జిల్లాకు తొలిసారిగా షాట్ విస్కీ కేసులు 300పంపింది. ఒక్కో కేసులో 48చొప్పున నిబ్‌లు ఉంటాయి. వీటిని జిల్లాలో ఒక్కో మద్యం దుకాణానికి రెండేసి కేసుల చొప్పున ఎక్సైజ్ శాఖ సరఫరా చేస్తోంది. జిల్లాలో మొత్తం 155 మద్యం దుకాణాలకుగాను 130 వైన్‌షాపులే ఇప్పటికి ప్రారంభమయ్యాయి. స్థల సమస్య కారణంగా ఇంకా మిగిలినవి తెరుచుకోలేదు.

నేడు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

కాకినాడక్రైం, అక్టోబరు20(ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జిల్లా ప్రధాన కేంద్రమైన సోమవారం కాకినాడ జిల్లా పాత పోలీసు కార్యాలయం ఆవరణలో పోలీసు అమరవీరుల స్థూపం వద్ద నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీల ఆధ్వర్యంలో విధి నిర్వహణలో అమరులైన పోలీసు సంస్మరణ కార్యక్రమం, సభ జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

కలెక్టరేట్(కాకినాడ), అక్టోబరు20(ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యల పరిష్కార నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం సోమవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కాకినాడ కలెక్టరేట్‌లో జరుగుతుందని కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. ఈమేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. దీనికి జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలని ఆదేశించారు.

24 గంటల వ్యవధిలోనే తల్లీ, కుమారుడు మృతి

- ఇద్దరూ విద్యుత్ షాక్‌తోనే ఒకే మాదిరిగా మృత్యువాత
- ఇక్కడే తల్లి మరణించిందని చెప్తుండగా విద్యుత్‌షాక్‌కు గురైన కుమారుడు
- సామర్లకోటలో విషాదఛాయలు

మెయిన్‌లో..



తల్లి, కుమారుడు పద్మ, విశ్వేస్(ఫైల్‌ఫొటో)

ఆహ్లాదకర వాతావరణంలో.. కేంద్రీయ విద్యాలయ







కాకినాడ రూరల్ పి.వెంకటాపురంలో కేంద్రీయ విద్యాలయ సువిశాల భవన సముదాయం

- దశాబ్దం తర్వాత సొంత భవన సముదాయం నిర్మాణం
- సువిశాల భవనంలో తరగతి గదులు
- త్వరలో వర్చువల్‌గా ప్రధానితో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు

సర్పవరం జంక్షన్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లల విద్యాభ్యాసంకోసం కాకినాడ రూరల్లో ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయ స్కూల్ ఎట్టకేలకు దశాబ్దకాలం తర్వాత సొంత భవనం సమకూరింది. కేంద్రం ఈ భవన సముదాయ నిర్మాణంకోసం రూ.28.43 కోట్లు మంజూరు చేయగా రెండేళ్ల కిందట ప్రారంభించిన భవన నిర్మాణ పనులు పూర్తి కావడంతో వలసపాకల కాకినాడ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో ఉన్న కేంద్రీయ విద్యాలయ స్కూల్‌ను పి.వెంకటాపురంలోని సొంత భవనంలోకి తరగతులు నిర్వహిస్తున్నారు. ఈనెలాఖరు నాటికి అసంపూర్తి నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రధాని మోదీ వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

మొత్తం ఐదెకరాల్లో..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మంచి క్రమశిక్షణతోపాటు నాణ్యమైన విద్యాబుద్ధులు నేర్పించేందుకు 2014లో అప్పటి కాకినాడ ఎంపీ, కేంద్ర మానవ వనరులశాఖ మంత్రి ఎంఎం పళ్లంరాజు కాకినాడకు కేంద్రీయ విద్యాలయం మంజూరు చేశారు. తొలుత దీన్ని కాకినాడ సిటీలో ఏర్పాటు చేయాలని భావించినా స్థలాభావ సమస్యతో కాకినాడ రూరల్ వలసపాకలలోని కాకినాడ పబ్లిక్ స్కూల్ పక్కన 12 తరగతి గదులతో 1 నుంచి 5 వరకు తరగతులకు ఏర్పాటు చేశారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తక్కువ ఫీజుతో బహుముఖ రంగాల్లో ప్రజ్ఞావికాసం, క్రీడలతో నాణ్యమైన విద్యనందించాలనే ఉద్దేశంతో కేంద్రం ఈ స్కూల్‌ను ఏర్పాటు చేసింది. సొంత భవనం కోసం స్థలసేకరణలో తీవ్ర జాప్యం జరిగినా చివరకు కాకినాడ రూరల్ పి.వెంకటాపురంలో ఏపీ గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాల(అంబేద్కర్ గురుకులం) వెనకాల ఉన్న 5.02 ఎకరాల భూమిని కేంద్రీయ విద్యాలయకు కేటాయించారు. అధికారికంగా స్థలం అప్పగింత, నిధుల మంజూరులో జాప్యంతో పలుసార్లు నిధులు మంజూరైనా నిర్మాణ పనులు ముందుకు వెళ్లలేదు. ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయ పేరిట రూ.28.43 కోట్లు మంజూరు చేయగా 2022, నవంబరులో నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇటీవల నిర్మాణ పనులు పూర్తి కావడంతో ఈ ఏడాది జూలైలో వలసపాకల నుంచి పి.వెంకటాపురంలోని నూతన భవన సముదాయంలోకి తరలించారు.

రూ.4కోట్లతో క్రీడా మైదానం

కాకినాడ కేంద్రీయ విద్యాలయలో 405మంది విద్యార్థులు ఒకటి నుంచి ఐదో తరగతి వరకు విద్యాభ్యాసన సాగిస్తున్నారు. సువిశాల భవన సముదాయంలో జీప్లస్ వన్ తరహాలో 47గదులు నిర్మించారు. ఇందులో 24 గదుల్లో విద్యార్థులకు తరగతి గదులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు క్రీడలకోసం రూ.4కోట్లతో బాస్కెట్‌బాల్, వాలీబాల్ క్రీడా మైదానం నిర్మాణ పనులు సాగుతున్నాయి. మల్టీపర్పస్ భవన నిర్మాణం జరుగుతోంది. ఈ కేంద్రీయ విద్యాలయ నిర్మాణ పనులన్నీ నేషనల్ ప్రాజెక్ట్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కేంద్ర మార్గదర్శకాల మేరకు కేంద్రీయ విద్యాలయ భవన సముదాయం నిర్మాణ పనులు చేపట్టామని ఎన్‌పీసీసీ ఏఈ ఈశ్వరరావు తెలిపారు. మల్టీపర్పస్ భవనం నిర్మాణంలో ఉందని, బాస్కెట్‌బాల్, వాలీబాల్ క్రీడామైదానం పూర్తి కావచ్చిందని, అక్టోబరు నెలాఖరు నాటికి అసంపూర్తి నిర్మాణ పనులు పూర్తవుతాయని అన్నారు. ప్రధాని మోదీ వర్చువల్ విధానంలో ఈ భవన సముదాయాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని పాఠశాల ప్రిన్సిపాల్ బొంతు శేఖర్ తెలిపారు.

మానవ హక్కుల పరిరక్షణలో బాలగోపాల్ కృషి ప్రశంసనీయం





బాలగోపాల్ సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న సీనియర్ న్యాయవాది త్రినాథరావు, హాజరైన సభికులు

- సీనియర్ న్యాయవాది త్రినాథరావు

పోర్టుసిటీ(కాకినాడ), అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): మానవ హక్కుల పరిరక్షణలో ప్రొఫెసర్ బాలగోపాల్ కృషి ప్రశంసనీయమని ప్రముఖ న్యాయవాది, ఆదివాసీ హక్కుల కార్యకర్త డాక్టర్ పల్లా త్రినాథరావు అన్నారు. మానవ హక్కుల వేదిక ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా 8వ మహాసభ, మానవ హక్కుల ఉద్యమకారుడు ప్రొఫెసర్ కె బాలగోపాల్ సంస్మరణసభ కాకినాడ వెంకటరత్నపురంలోని గాంధీభవన్‌లో ఆదివారం రాత్రి జరిగింది. హక్కుల ఉద్యమం-ప్రొఫెసర్ కె.బాలగోపాల్ అనే అంశంపై త్రినాథరావు ప్రధానవక్తగా పాల్గొన్నారు. మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఇక్బాల్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదిగా, విద్యావేత్తగా, రచయితగా, మానవ హక్కుల కార్యకర్తగా సామాజిక సమస్యలపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి బాలగోపాల్ పోరాడారన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త, మానవ హక్కుల కార్యకర్త కె.అనురాధ పర్యావరణ సంక్షోభం -దుష్ప్రభావాలు, అనే అంశంపై మాట్లాడుతూ గాలి, నీరు, నేల తీవ్ర కాలుష్యం బారిన పడుతున్నాయన్నారు. అనంతరం పల్లా త్రినాథరావు రాసిన తెలుగు, ఆంగ్ల వ్యాసాల పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించారు. మానవ హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసరావు కార్యదర్శి నివేదిక సమర్పించారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మహమ్మద్ ఇక్బాల్, నామాడి శ్రీధర్, పి.పవన్, శ్రీనివాసరావు, ఎల్‌బీఎస్ నారాయణ గౌరవ్, కె.పుష్పవల్లిలను ఎన్నుకున్నారు.

ఉత్తమ సేవలందించిన వారికి అబుల్ కలాం ఆజాద్ జాతీయ పురస్కారం

కాకినాడ సిటీ, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): మౌలానా అబుల్‌కలాంఆజాద్ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 11న ప్రభుత్వ కార్యక్రమంగా మైనారిటీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించనున్నామని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి ఎ.సునీల్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఉర్దూ భాషాభివృద్ధి, సాహిత్యం, విభిన్న రంగాల్లో అత్యుత్తమ సేవలందించిన వారికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జాతీయ పురస్కారంగా రూ.లక్షా25వేల ప్రోత్సాహకం, సర్టిఫికెట్, జ్ఞాపిక, డాక్టర్ అబ్దుల్ హఖ్ ప్రాంతీయ పురస్కారంగా రూ.లక్ష ప్రోత్సాహకం, సర్టిఫికెట్, జ్ఞాపిక అందించనున్నట్లు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంకోసం దరఖాస్తు చేసే వారికి కనీసం ఐదేళ్ల బోధనా అనుభవం కలిగి ఉండాలన్నారు. ఉర్దూ అకాడమీ ద్వారా జారీ చేసిన దరఖాస్తు పూర్తి చేసి పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు హెచ్‌ఎం, డీఈవో, డిప్యూటీ డీఈవో ద్వారా ఇంటర్, డిగ్రీ కళాశాలల అధ్యాపకులు కళాశాల ప్రిన్సిపాల్, డీఈవీవోఆర్‌ఐవో ద్వారా, విశ్వవిద్యాలయం అధ్యాపకులు ప్రిన్సిపాల్, రిజిస్ట్రార్ ద్వారా ప్రమాణ పత్రులను జతపరుస్తూ ఈనెల 25లోగా అందజేయాలన్నారు. పోస్టు, కొరియర్ ద్వారా డాక్టర్ మహమ్మద్‌మస్తాన్, డైరెక్టర్ సెక్రటరీ, ఏపీస్టేట్ ఉర్దూఅకాడమీ, డోర్ నెంబర్ 76-1-6ఏ/1అండ్2, మాలవిక విల్లా, హెచ్‌బీ కాలనీ,భవానిపురం,విజయవాడ పంపాలన్నారు.



‘ఈవీ’ధంగా పరుగులు!

నగరాల్లో ఎటుచూసినా కాలుష్యం. కంటికి కనిపించకుండానే గాలిలో కలిసి హానికరంగా మారుతోంది. వాహనాల నుంచి వచ్చే పొగ కారణంగా పర్యావరణం దెబ్బతింటోంది. గాలిలో తగ్గుతున్న నాణ్యతే దీనికి నిదర్శనం. దేశంలో చాలా నగరాల్లో ఏక్యూఐ (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్) సంఖ్య 100 దాటుతోంది. ఇది ఆందోళన కలిగించే అంశమే. కాకినాడ, రాజమహేంద్రవరం నగరాల్లోను ఈ సంఖ్య ఒక్కోసారి 100 దాటుతోంది. ఈ సమస్య పరిష్కారానికే కేంద్రం ఎలక్ట్రికల్ వాహనాలపై దృష్టి పెట్టింది. దీంతో నెమ్మదిగా వీటి అమ్మకాలు జోరందుకుంటున్నాయి. పెట్రోలు వాహనాలతో పోలిస్తే ఖర్చు తక్కువ. పర్యావరణహితం కూడా. ఇప్పుడిప్పుడే సామాన్యులు సైతం ‘ఈవీ’ధంగా అడుగులు వేస్తున్నారు. దీంతో ఈ-బైక్‌లు, ఈ-కార్లు, ఈ-ఆటోలు రోడ్ల మీద సందడి చేస్తున్నాయి.

ఈవీ వాహనాల వాడకం పెరుగుతోంది..
ఈ ఏడాది ఏప్రిల్ నుంచి రిజిస్ట్రేషన్ అయిన ఈ వాహనాలు

ఆర్టీవో పరిధి	ఎలక్ట్రిక్ (బీవోవీ)	ప్యూర్ ఈవీ	స్ట్రాంగ్ హైబ్రిడ్‌ఈవీ
రాజమహేంద్రవరం	1015	380	23
కాకినాడ	1295	373	22
అమలాపురం	217	76	5
మండపేట	201	47	4
కత్తిపూడి	165	37	3
రంపచోడవరం	31	5	0



- రాజమహేంద్రవరం, కాకినాడ నగరాల్లో భారీగా వాహన కాలుష్యం
- గాలిలో తగ్గుతున్న నాణ్యత.. 100 దాటుతున్న ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్
- వాహనాల కాలుష్యం తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాలే పరిష్కారం
- నగరాల్లో ఇప్పుడిప్పుడే పెరుగుతున్న ఈవీల సంఖ్య
- ఈ-బైక్‌లు, ఈ-కార్లు, ఈ-ఆటోలపై పెరుగుతున్న ఆసక్తి
- ఈ-బస్సులపై ఆర్టీసీ ప్రత్యేక దృష్టి.. ఇప్పటికే ప్రతిపాదనలు
- కాలుష్యరహితం.. పర్యావరణహితం.. ఖర్చు మితం..



(రాజమహేంద్రవరం,ఆంధ్రజ్యోతి)/ కార్పొరేషన్(కాకినాడ), ఆంధ్రజ్యోతి:

కాకినాడ జిల్లా పరిధిలో 20లక్షల92వేలమంది జనాభా ఉన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 18లక్షల33వేలమంది జనాభా ఉన్నారు. వీటిలో కాకినాడ,రాజమహేంద్రవరం కార్పొరేషన్‌లుగా ఉన్నాయి. ఆస్పత్రులు, కళాశాలలు, పెద్దపెద్ద సంస్థలు వంటివన్నీ ఈ నగరాల్లోనే నెలకొల్పారు. దీంతో పరిసర ప్రాంతాల్లోని చాలామంది ఉద్యోగ, ఉపాధి, వ్యాపార, చదువుల నిమిత్తం నగరాల్లోనే స్థిరపడుతున్నారు. దీనివల్ల ఇక్కడ జనాభా తాకిడి ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలో ఈ రెండు నగరాల్లో వాహనాల సంఖ్య భారీగా ఉంది. వాటి నుంచి వెలువడే కాలుష్యం ఈ నగరాలపై ప్రభావం చూపిస్తోంది. దీని నియంత్రణకు గాను మొక్కలు విరివిగా పెంచాల్సి ఉంది. నగరమంతా పచ్చదనం కనిపించాలి. తద్వారా ప్రజలకు స్వచ్ఛమైన గాలి పీల్చే అవకాశం ఉంటుంది. కానీ, కాకినాడ, రాజమహేంద్రవరం నగరాల్లో మొక్కల పెంపకం ఉన్నప్పటికీ ఆశించినస్థాయిలో లేదు. దీనివల్ల కాలుష్యం పెరిగినప్పుడల్లా గాలిలో నాణ్యత తగ్గుతోంది. ఈ గాలి పీల్చడం ద్వారా ప్రజలకు పలు సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఈ నేపథ్యంలో వాహనాల నుంచి వెలువడే కార్బన ఉద్గారాల సమస్యను పరిష్కరించేందుకు ఎలక్ట్రికల్ వెహికల్స్‌ను పెంచాలన్న వాదన ఉంది. ఇందులో భాగంగా మొదటి అడుగుగా నగరపాలక సంస్థల పరిధిలో చెత్తసేకరణకు ఈ-రిక్షాలు, ఈ-కార్ట్ వాహనాలనే వినియోగిస్తున్నారు. ప్రజల్లోను ఈవీల వినియోగంపై ఆసక్తి కలుగుతోంది.

ఉమ్మడి జిల్లాలో ఈ-బైక్‌లు, ఈ-కార్లు

ఉమ్మడి తూర్పుగోదావరిలోని కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురంల్లో ఈ-బైక్‌లు విక్రయించే షోరూంలు ఇప్పటికే ఏర్పాటయ్యాయి. మూడు జిల్లాలో నెలకు కనీసం 50 వరకూ ఇవి రోడ్డెక్కుతున్నాయి. ఈ-బైక్‌లు రూ.50వేలు మొదలుకొని రూ.2లక్షల వరకూ వివిధ శ్రేణుల్లో అందుబాటులో ఉన్నాయి. ఇక ఈవీ కార్లను ప్రముఖ ఆటోమొబైల్ సంస్థలు ఇప్పటికే మార్కెట్‌లోకి దింపాయి. వీటి ధరలు భారీగానే ఉంటున్నాయి. దీంతో సంపన్న వర్గాలు మాత్రమే వీటిపై దృష్టిపెట్టాయి.



ఆర్టీసీలో 150 ఈవీలకు ప్రతిపాదనలు

కాకినాడ, రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపోల్లో కూడా ఎలక్ట్రికల్ బస్సులకు ఇప్పటికే ప్రతిపాదనలు వెళ్లాయి. కాకినాడ జిల్లాలో ఆర్టీసీకి ప్రస్తుతం 25 బీఎస్6 బస్సులు వచ్చాయి. వీటిలో 21 బస్సులు సూపర్‌లగ్జరీ, 4 బస్సులు స్లీపర్ కోచ్‌లు ఉన్నాయి. ఇవీ పర్యావరణహితంగా ఉంటాయని ఆర్టీసీ అధికారులు చెప్తున్నారు. కాలుష్య నియంత్రణలో భాగంగా కాకినాడ ఆర్టీసీ డిపోకి 50, రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపోకి 100 చొప్పున ఈవీ బస్సులు కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఇవి ఒక్కో బస్సు రూ.1.50 కోట్లకు కలిపి మొత్తం రూ.225కోట్లతో కొనుగోలుకు ఆర్టీసీ సిద్ధమవుతోంది. వీటిని ఉమ్మడి జిల్లా పరిధిలో తిప్పేలా ప్రణాళిక సిద్ధం చేసిన అధికారులు వీటి నిమిత్తం మొత్తం 25చోట్ల చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆర్టీసీలో హైదరాబాద్, విజయవాడ నుంచి రాజమహేంద్రవరం మీదుగా కొన్ని ఎలక్ట్రికల్ బస్సులు తిరుగుతున్నాయి.



మన నగరాల్లో ఏక్యూఐ

ఉమ్మడి జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల్లో గాలిలో నాణ్యత ఆయా సమయాలను బట్టి మారుతోంది. ఆదివారం, ఇతర సెలవురోజుల్లో వాహనాల ప్రయాణం తక్కువగా ఉంటుంది కాబట్టి అప్పుడు సాధారణ స్థితి ఉంటోంది. ఇతర రోజుల్లో ఎక్కువగా ఉంటోంది. దీనివల్ల గాలిలో నాణ్యత తగ్గి ఒక్కోసారి ఆందోళనకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. తాజాగా నిర్వహించిన ఏక్యూఐ పరీక్షల్లో కాకినాడలో ఓ సందర్భంలో అత్యధికంగా 108 ఉందని తేలింది. రాజమహేంద్రవరంలో కూడా ఓ సందర్భంలో అత్యధికంగా 115 వరకూ ఉందని నిర్ధారణైంది. ఇది ఎప్పటికప్పుడు మారుతూ ఉంటుంది. రెండుచోట్ల ఆదివారం 50 లోపే ఉంది.

● కంటికి కనిపించని శత్రువు

స్విట్జర్లాండ్‌కి చెందిన ఓ సంస్థ అధ్యయనంలో అత్యంత కాలుష్యభరిత దేశాల్లో భారత్ ఐదో స్థానంలో ఉండడం ఆందోళన కలిగిస్తోంది. దీంతో మన దేశంతో సహా చాలా దేశాలు ఎకో ఫ్రెండ్లీ విధానాలను అనుసరిస్తున్నాయి. దీనిలోభాగంగా వాహన కాలుష్యాన్ని తగ్గించడానికి ఎలక్ట్రిక్ వాహనాలను ప్రత్యామ్నాయంగా భావిస్తున్నారు. వాయుకాలుష్యానికి ఏటా ప్రపంచవ్యాప్తంగా 80లక్షల మంది ప్రాణాలు పోతున్నాయి. పెట్రోవాహనాలు, ఫ్యాక్టరీలు విడుదల చేసే పొగలోని సూక్ష్మధూళి, రసాయన కణాలు,కర్బన ఉద్గారాలు ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండెపోటుకు కారణమవుతూ ప్రాణాలను కబళిస్తున్నాయి. పిల్లల్లో శ్వాస, నాడీ వ్యవస్థలను వాయు కాలుష్యం నాశనం చేస్తోంది. పిల్లల్లో న్యూమోనియా కేసుల సంఖ్య పెరగడం శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇప్పటికే పెట్రో వాహనాల కొనుగోళ్లపై హిమాచల్ ప్రభుత్వం ఆంక్షలు విధించింది. ఈనిర్ణయం ఈవీల కొనుగోలుకు ఊతంగా మారి గ్రీన్ అండ్ క్లీన్ లక్ష్య సాధనకు దోహదపడుతుందని భావిస్తున్నారు.

తగ్గుతున్న గాలి నాణ్యత..



పొల్యూషన్ బోర్డు ప్రతి వారం నిర్వహించే పరీక్షల్లో కాకినాడ, రాజమహేంద్రవరం నగరాల్లో గాలిలో నాణ్యత తగ్గుతోందని తేలింది. గాలిలో నాణ్యతను గుర్తించే ప్రక్రియను ఎయిర్ క్వాలిటీ ఇండక్స్(ఏక్యూఐ) అంటారు. గాలిలో ఉండే పీఎంలు(పర్టిక్యులర్ మేటర్), నైట్రోజన్ డయాక్సైడ్(ఎన్‌వో2), ఓజోన్(ఓ3), సల్ఫర్ డయాక్సైడ్(ఎస్‌వో2), కార్బన్ మోనాక్సైడ్ (సీవో)లను బట్టి ఈ ఏక్యూఐను నిర్ధారిస్తారు. వీటిలో పీఎంలు వాతావరణంలో కలిసిపోయి చిన్న కణాలుగా ఉంటాయి. మిగిలినవి వాయురూపంలోనే ఉంటాయి. ఈ ప్రమాదకర వాయువులన్నీ పరిశ్రమలు, వాహనాల కాలుష్యంనుంచే విడుదలవుతాయి. ఈ ఏక్యూఐ ఎక్కువగా ఉంటే గాలిలో నాణ్యత తగ్గుతున్నట్టు లెక్క. 50లోపు ఉంటేనే శ్రేయస్కరం. 100లోపు ఉంటే అంతంతమాత్రం. 100 దాటితే ఆందోళనకరం.



● నగరాల్లో ఈ-ఆటోల పరుగులు

ఎలక్ట్రికల్ విప్లవం మొదలు కావడంతో ఈవీ ఆటోలు కూడామార్కెట్‌లోకి వచ్చేశాయి.నాణ్యతను బట్టి రూ.1.5 లక్షల నుంచి రూ.4లక్షల వరకు వివిధ ధరల్లో అందుబాటులో ఉంటున్నాయి. కాకినాడ, రాజమహేంద్రవరం వంటి ప్రధాన నగరాలతోపాటు అమలాపురం, రావులపాలెం, మండపేట, సామర్లకోట, పిఠాపురం, తుని, కొవ్వూరు పట్టణాల్లోను ఈ-ఆటోలు పరుగులు పెడుతున్నాయి. వీటి మోడళ్లు కూడా కాస్త భిన్నంగా ఉండడంతో ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి.

ఉమ్మడి జిల్లాలో చార్జింగ్ స్టేషన్లు

ఈవీలకు చార్జింగ్ స్టేషన్లు పెరగాల్సి ఉంది. ప్రస్తుతం వినియోగదారులు ఈ-బైక్‌లు, ఈ-ఆటోలకు ఇళ్ల వద్దే చార్జింగ్ పెట్టుకుంటున్నారు. వీటికి కనీసం నాలుగైదు గంటలపైనే సమయం పడుతోంది. ఎథర్, టాటా, రెన్ వంటి మోటారు కంపెనీలు తమ సర్వీస్ సెంటర్ల వద్ద చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశాయి. వీటివద్ద బైక్‌లు, ఆటోలు, కార్లకు చార్జింగ్ పెట్టుకునే వీలు కలుగుతోంది. ప్రస్తుతం కాకినాడ, రాజమహేంద్రవరంల్లో మాత్రమే ఇవి అందుబాటులో ఉన్నాయి. ఉమ్మడి జిల్లా పరిధిలో తుని నుంచి రాజమహేంద్రవరం మధ్య నాలుగైదు చోట్ల పబ్లిక్ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. రాజానగరం దగ్గర్లో రెండు, గండేపల్లి మండలం మురారిలో ఒకటి, జగ్గంపేట మండలం జెడ్.రాగంపేటలో ఒకటి, తుని మండలం తేటగుంటలో ఒకటి ఉన్నాయి. హైవేపై ప్రయాణించే ఈవీ కార్లు, బస్సులకు ఈ స్టేషన్లవద్ద చార్జింగ్ పెడుతున్నారు.


రాజానగరం సమీపంలో ఈవీ చార్జింగ్ స్టేషన్

బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవం

నేటి నుంచి వాడపల్లి వెంకన్న బ్రహ్మోత్సవాలు

ఘనంగా ఏర్పాట్లు


ఆకట్టుకుంటున్న విద్యుత్ దీపాలంకరణ

● ఆత్రేయపురం(ఆంధ్రజ్యోతి):



కోనసీమ తిరుమల శ్రీదేవి భూదేవి సమేత వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి 12వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 21వ చవితి సోమవారం నుంచి 29 మంగళవారం వరకు తొమ్మిది రోజుల పాటు తిరుమల తరహాలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఎప్పుడూ లేని విధంగా ప్రచార మాధ్యమాల ద్వారా భక్తులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. అనకాపల్లి నుంచి విజయవాడ వరకు జాతీయ రహదారుల వద్ద బ్రహ్మోత్సవ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. పట్టణ ప్రాంతంలో ఎల్ఈడీతో డిజిటల్ ప్రచారం నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే హోమాలకు యాగశాలను కూడా సిద్ధం చేశారు. వసంత మండపం ప్రాకార మండపాలలో బెంగళూరు పుష్పాలతో అలంకరించే పనిలో ప్రత్యేక నిపుణులు నిమగ్నమయ్యారు. వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం ఖండవల్లి రాజేశ్వరవరప్రసాదచార్యులు బ్రహ్మత్వంలో వేద పండితులు, అర్చకులు బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నారు. రావులపాలెం నుంచి బొబ్బర్లంక వాడపల్లి, లొల్ల ప్రాంతాలలో ముఖ ద్వారాలను ఏర్పాటు చేశారు. ఆలయాన్ని విద్యుత్ కాంతులతో శోభాయమానంగా తీర్చిదిద్దారు.


యాగశాల


ప్రాకారాలంకరణ


పుష్పాలంకరణ

నేడు శేషవాహన సేవ

సోమవారం ఉదయం 9.30 గంటలకు విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, అకల్మష హోమం, సాయంత్రం ధ్వజారోహణతో బ్రహ్మోత్సవాలను ప్రారంభిస్తారు. రాత్రి 7.30 గంటలకు పరావాసుదేవ అలంకరణతో శేషవాహనంపై శ్రీవారు తిరు వీధులలో విహరించనున్నారు.



సాంస్కృతిక కార్యక్రమాలు

తొమ్మిది రోజుల పాటు నిర్వహించే స్వామివారి బ్రహ్మోత్సవాలకు వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు తమ ప్రదర్శనలు అందించనున్నారు. కేరళ విలక్ డ్యాన్స్, గురవై వేషాలు, ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారణాసి డ్యాన్సు, మహారాష్ట్ర వాయిద్యం, కరీంనగర్ తీన్‌మార్, తిరుపతి సేక్సోఫోన్, కేరళవాయిద్యం, డోలు సన్నాయి, భరతనాట్యం తదితర వాటిని ప్రదర్శించనున్నారు.

ప్రత్యేక ఏర్పాట్లు చేశాం..

ఉప కమిషనరు సూర్యచక్రధరరావు



వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి పుణ్యక్షేత్రానికి నెల రోజుల క్రితమే ఉపకమినరుగా బాధ్యతలు స్వీకరించా.. వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాం. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ ఉత్సవాలకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు, ఒడిసా రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారని అంచనా వేస్తున్నాం. భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. ఉచిత దర్శనం, ప్రత్యేక దర్శనంతో పాటు స్వామివారి ప్రసాదాలు భక్తులకు అందించనున్నాం. స్వామివారి బ్రహ్మోత్సవాలు భక్తులు తిలకించేలా ఏర్పాట్లు చేపడుతున్నాం.

ఐపీఎల్ తరహాలో గోదావరి క్రికెట్ ప్రీమియర్ లీగ్



ప్రీమియర్ లీగ్ క్రికెట్ లోగో ఆవిష్కరిస్తున్న రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ

» డిసెంబరు 1 నుంచి 12 వరకు కాకినాడలో నిర్వహణకు ఏర్పాట్లు

కాకినాడఅర్బన్, అక్టోబరు 20: కాకినాడలో మొదటిసారిగా ఐపీఎల్ తరహాలో జీపీఎల్ ప్రీమియర్‌లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తుండడం అభినందనీయమని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. డిసెంబరు 1 నుంచి 12 వరకు గోదావరి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ కాకినాడలో నిర్వహిస్తారన్నారు. ఆదివారం ఆయన నివాసంవద్ద టోర్నమెంట్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12రోజులపాటు జరిగే ఈ టోర్నమెంటులో ఆరు జట్లుగా ఏర్పాటుచేసి పోటీలు పెడతారన్నారు. మిరాకిల్ ఇంజనీరింగ్ సౌజన్యంతో ఏర్పాట్లు చేస్తారన్నారు. అమ్పైర్ స్పోర్ట్స్ ముఖ్య కార్యదర్శి ఎస్.కరుణాకర్ మాట్లాడుతూ డేవిడ్ కాకినాడ కింగ్స్, చిట్ల కిరణ్ పిఠాపురం పాంథర్స్, హరీష్ కోనసీమ లయన్స్‌లోవస్ రామచంద్రపురం రాయల్స్, జీ వీ కే తుని డస్కస్, షణ్ముఖ గోదావరి రైడర్స్ జట్ల మధ్య పోటీలు నిర్వహిస్తామన్నారు. టోర్నమెంట్‌కు వైస్‌చైర్మన్‌గా చిట్టూరి డేవిడ్ వ్యవహరిస్తారన్నారు. ఆటగాళ్లకు వేలం నిర్వహించి 20-20తరహాలో పోటీలకు శ్రీకారం చుట్టారు.

ముగిసిన రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలు

కాకినాడఅర్బన్, అక్టోబరు 20: మూడురోజులుగా కాకినాడలో నిర్వహిస్తున్న అంతర్‌జిల్లాల స్కేటింగ్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. అండర్-11, 14, 17, 19 విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్టు స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి ఎల్.జార్జి తెలిపారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశామన్నారు. కార్యక్రమంలో డీఎస్‌ఏ సీఈవో బి.శ్రీనివాసకుమార్, హరీష్ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మన్ తలాటం హరీష్, పరిశీలకులు ఎస్.దిలీప్‌కుమార్, పీఈటీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వి.రవిరాజు, కార్యదర్శి కె.నూకరాజు, స్కేటింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్, దొరైస్వామి, జి.సునీల్‌కుమార్, పరుశరామ్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపికలు

నవంబరు రెండోవారంలో ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడానికి ఎంపికైన క్రీడాకారుల వివరాలివి. అండర్-11 విభాగంలో బాలికల్లో.. విశాఖకు చెందిన దూసర్లపూడి ప్రియానందశ్రీవర్షిణి, షాయిఖ్ దిల్‌సద్ అమీనా, చాంతాటి చార్వి ఉన్నారు. బాలురలో.. తూర్పుగోదావరికి చెందిన ఎస్.శ్యామ్‌సుందర్‌రెడ్డి, అనంతపురానికి చెందిన ఆర్.సాయి కార్తీకరెడ్డి, చిత్తూరుకు చెందిన సి.జతిన్‌రెడ్డి ఎంపికయ్యారు. అండర్-14 విభాగంలో తూర్పుగోదావరికి చెందిన కె.భవ్యశ్రీ, చిత్తూరుకు చెందిన కామిశెట్టి ఖ్యాతి, కృష్ణాజిల్లాకు చెందిన సాన్వి రఫియా, బాలురలో తూర్పుగోదావరికి చెందిన ఎ.మహీధర్ రాజకుమార్, ఆర్.శ్రీఅఖిల్‌రిషివర్మ, కృష్ణాజిల్లాకు చెందిన బలరాం ఉన్నారు. అండర్-17 బాలికల్లో తూర్పుగోదావరికి చెందిన మహమ్మద్ హనీఫ్‌మోహన్, విశాఖకు చెందిన పెరవలి శ్రీకీర్తి, నెల్లూరుకు చెందిన పి.యశశ్విని, బాలురలో చిత్తూరుకు చెందిన షాయిక్ అమీర్, కృష్ణాజిల్లాకు చెందిన పి.యోషిత్ రెడ్డి, మధులీలావెంకట సుధీర్ ఎంపికయ్యారు.

క్వాడ్ విభాగంలో అండర్-11 బాలబాలికల్లో గుంటూరుకు చెందిన తన్మయినాగదుర్గ, నెల్లూరుకు చెందిన సీహెచ్.నాగజ్యోత్స్న, తూర్పుగోదావరికి చెందిన మోసా హనీసుసాన్, విరోధి రిషీశ్వర్, విశాఖకు చెందిన కరణం జైచందన్, గుంటూరుకు చెందిన వై.జినేష్‌సాయి ఉన్నారు. అండర్-14లో నెల్లూరుకు చెందిన నందిని, ఆద్విరమ్య, కృష్ణాజిల్లాకు చెందిన తనూజసాయి, తూర్పుగోదావరికి చెందిన నిఖిల్ ఈశ్వర్, చందు శ్రీధర్, కృష్ణాజిల్లాకు చెందిన ఫర్దీస్ ఉన్నారు.

అండర్-17 క్వాడ్ విభాగం.. బాలికల్లో తూర్పుగోదావరికి చెందిన వీవీ వీరవర్షిని, విశాఖకు చెందిన విద్యా ప్రజాపతి, నెల్లూరుకు చెందిన ఎస్.జెస్మిత, బాలురలో విశాఖకు చెందిన పూటిపల్లి జాన్సన్, అంబుజి లోహిత్‌సాయి, బుడ్డిగ శశాంక్ ఎంపికయ్యారు. అండర్-19లో చిత్తూరుకు చెందిన కె.స్నేహకృతి, కృష్ణాకు చెందిన జయశ్రీసాయి, ఆర్.జశ్వంత్, చిత్తూరుకు చెందిన కె.వింధ్యన్ జట్టులో స్థానం దక్కించుకున్నారు.


పొల్లూరు జలపాతం వద్ద శిక్షణలో పాల్గొన్న తెలంగాణా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు

తెలంగాణ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లకు
పొల్లూరు జలపాతం వద్ద శిక్షణ

మోతుగూడెం, అక్టోబరు 20: చింతూరు మండలం మోతుగూడెంలో ఆదివారం తెలంగాణ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు ఆంధ్రాలో పొల్లూరు జలపాతం వద్ద టేక్ ప్లాంటేషన్ వద్ద అటవీ ప్రాంతంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. లక్కవరం రేంజర్ సబ్ డీఎఫ్‌వో శ్రీనివాసరెడ్డి, లక్కవరం రేంజర్ నానాజీ, డీఆర్వో భాను ప్రకాష్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



తలుపులమ్మ ఆలయానికి రూ.3.27లక్షల ఆదాయం

తునిరూరల్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం లోవ దేవస్థానానికి తరలివచ్చిన భక్తజనంతో ఆలయంలో అమ్మవారి నామస్మరణ మార్మోగింది. తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు అమ్మవారి దర్శనానికి క్యూలైన్‌లో బారులు తీరారు. అమ్మవారి విశేషలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక క్యూలైన్‌లో బార్లు తీరిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబ సమేతంగా లోవకు తరలివచ్చిన భక్తులు దేవస్థానం సమకూర్చిన వసతి గదులు, ఆరుబయట వంట షెడ్డుల్లో భక్తులు వంటావార్పులు చేసుకుని కుటుంబ సమేతంగా సహపంక్తి భోజనాలు చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో విశ్వనాథ్‌రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆదివారం ఒక్కరోజే అమ్మ వారికి రూ.3.27లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు.



చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యానికి..
టీకాస్త్రం

- వారి భవితకు టీకాలే రక్ష ● ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- గర్భిణులు, పిల్లలకు పదేళ్ల వరకూ టీకాలు
- అలసత్వం వహిస్తే అనారోగ్య సమస్యలు తప్పవు
- తల్లిదండ్రులదే పూర్తి బాధ్యత

శంఖవరం, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): చిన్నపిల్లల ఇంట్లో ఆనందానికి కొదవ ఉండదు. వారు చేసే ప్రతిచర్య మనల్ని సంతోషంలో ముంచేస్తుంది. వారికి చిన్నపాటి జ్వరం వచ్చినా కన్నవారి హృదయం విలవిల్లాడుతుంది. అందుకే వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటారు. వారి సంపూర్ణ ఆరోగ్యనాకి రాష్ట్రప్రభుత్వం కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. మహిళలు గర్భం దాల్చిన దగ్గర నుంచి బిడ్డకు పదో ఏట వచ్చేవరకూ అన్నిరకాల టీకాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది. ఈక్రమంలో టీకాల ప్రాముఖ్యత వాటిని నిర్లక్ష్యం చేస్తే కలిగే నష్టాల గురించి తల్లిదండ్రులు తప్పకుండా తెలుసుకోవాలి. టీకా అనేది చిన్నారులకు వజ్రాయుధం. అది చిన్నారుల్లో రోగనిరోధకశక్తిని పెంచి ప్రాణాంతక వ్యాధులనుంచి రక్షిస్తుంది. సరైన సమయంలో స్పందిచకపోతే జీవితాంతం పిల్లలు ఇబ్బందిపడతారు.

పదేళ్లు వచ్చే వరకూ..

మాతాశిశు సంక్షేమం కోసం ఎక్స్‌టెండెటు ప్రోగ్రాం ఆఫ్ ఇమ్యూనైజేషన్(ఈపీఐ)ని ప్రవేశపెట్టారు. దీన్ని యూనాని యూనివర్సల్ ఇమ్యూనైజేషన్‌గా దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టారు. గర్భిణులకు, అప్పుడే పుట్టిన పిల్లల దగ్గర నుంచి పదేళ్ల పిల్లల వరకూ ప్రభుత్వమే ఉచితంగా టీకాలను అందజేస్తోంది. పట్టణాల్లో ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రులు పల్లెల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో టీకాలను ఉచితంగా వేస్తారు. ప్రధానంగా 12 రకాల టీకాలు పిల్లలకు తప్పనిసరిగా వేయించాల్సి ఉంది. టీకాలు వేయించకపోతే వచ్చే వ్యా ధులు చిన్నారులను జీవితకాలం వేధిస్తాయి. పుట్టిన బిడ్డనుంచి పదేళ్ల వరకూ సరైన సమయంలో టీకాలు వేయించుకోవాలి. లేకపోతే క్షయ, రక్తహీనత, పోలియో, కేన్సర్, వైరల్ డయేరియా, కీళ్లవాతం, ధనుర్వాతం, తట్టు, రుబేలా, మెదడువాపు, కోరింత దగ్గు, రేచీకటి వంటి రోగాలు చుట్టుముడతాయి.

ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

గతంలో పేదింట్లో కాన్పంటే భయపడే పరిస్థితి కానీ ఇప్పుడు అన్ని పరీక్షలు ప్రభుత్వమే చేస్తూ సాధ్యమైనంత వరకూ సాధారణ కాన్పులు అయ్యేలా మందులు వేస్తున్నారు. అన్ని విధాలా ఆరోగ్యంగా ఉండేలా చర్యలు చేపడుతున్నారు. దీనిలోభాగంగా ప్రతినెలా ప్రభుత్వాస్పత్రుల్లో ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తూ దూర ప్రాంతాలనుంచి వచ్చే తల్లులకు ఉచితంగా భోజనం అందిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు, తల్లులకు ఉచితంగా పౌష్టికాహారం అందిస్తున్నారు.

సబ్ సెంటర్లలోనే టీకాలు

ప్రతివారం ఆరోగ్య ఉపకేంద్రాల్లో టీకాలను ఉచితంగా అందిస్తున్నారు. మాతాశిశు పేరుతో తల్లులకు ఒక పుస్తకాన్ని అందించి అందులో టీకాల వివరాలను పొందుపరుస్తారు. టీకాకు వచ్చిన సమయంలో మళ్లీ ఏ తేదీ రావాలి, మళ్లీ వచ్చినప్పుడు వేసే టీకా ఏంటని పుస్తకంలో తెలియజేస్తారు. టీకాలను ఎప్పటికప్పుడు పీహెచ్‌సీలను తీసుకొచ్చి ఐస్‌బాక్సులో భద్రపరుస్తారు. టీకా వేశాక చిన్నారులను గమనించి కొద్దిసమయం పోయాక పంపిస్తారు.


కత్తిపూడి సబ్‌సెంటర్‌లో వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది

ప్రధానంగా వేయించాల్సిన టీకాలు

వయస్సు	ఇవ్వాల్సిన వ్యాక్సిన్లు
పుట్టిన వెంటనే..	బీసీజీ, ఓపీవీ, హెపటైటిస్-బీ,
6 వారాలకు..	పెంటావాలెంట్-1, ఓపీవీ-1, ఐపీవీ-1, రోటావైరస్ వ్యాక్సిన్ 1, పీసీవీ
10వారాలకు..	పెంటావాలెంట్ -2, ఓపీవీ-2, రోటావైరస్ వ్యాక్సిన్-2
14 వారాలకు..	పెంటావాలెంట్ -3, ఓపీవి-2, ఐపీవీ-2, రోటావైరస్-3, పీసీవీ
9 నెలలకు..	మిజిల్, జేఈ-1, విటమిన్ ఏ-1పీసీవీ
16 నెలలకు..	టీపీటీ, ఓపీవీ, మీజిల్స్ విటమిన్ ఏ-2(బూస్టర్)
5-6 సంవత్సరాలకు..	టీపీటీ, విటమిన్-ఏ 9వ డోస్
10, 16 సంవత్సరాలకు..	టీడీ డోస్
గర్భిణికి..	12వారాలలోపు టీడీ-1, 4వారాల తర్వాత డీటీ-2

తల్లిదండ్రులు తెలుసుకోవాల్సినవి..

కార్పొరేటు ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తోంది. ప్రభుత్వం, వైద్యులు ఎన్నిరకాల సలహాలు, సూచనలు చేసినా పిల్లల సంరక్షణ విషయంలో తల్లిదండ్రులదే ప్రధాన భూమిక. గర్భం దాల్చిన దగ్గరనుంచి చిన్నారులకు పదేళ్లు వచ్చేవరకూ వ్యాక్సిన్ల విషయంలో పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలి. ఏ టీకా దేనికి వేశారు, మళ్లీ తర్వాత టీకా ఎప్పుడు వేయించుకోవాలి, టీకా వేశాక కార్డులో నమోదు చేశారా లేదా అనే విషయాలను పరిశీలించుకుని కార్డును భద్రపరుచుకోవాలి. నెలసరి బరువు చెక్ చేసుకోవడం వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలి. కొన్నిసార్లు టీకాలు వేసినప్పుడు సైడ్ ఎఫెక్ట్‌లు వస్తుంటాయి. వాటిపై వైద్యులను అడిగి తగిన సలహాలు పాటించాలి.

రైఫిల్ షూటింగ్‌లో జాతీయ జట్టు ఎంపిక

ఏపీ అంతర్ జిల్లాల రైఫిల్ షూటింగ్ టోర్నమెంట్


ఓపెన్‌సైట్ కేటగిరీలో రైఫిల్ షూటింగ్‌లో ఓవరాల్ చాంపియన్‌గా మొదటిస్థానంలో నిలిచిన అనంతపురం జట్టు

దివాన్‌చెరువు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): రైఫిల్ షూటింగ్ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ నుంచి ఓపెన్‌సైట్ కేటగిరీ విభాగంలో పాల్గొనే జాతీయ జట్టును ఎంపికచేసినట్టు జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి ఎస్ఆర్‌కేవీ స్వామి తెలిపారు. ఏపీ పాఠశాల విద్యాశాఖ, క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో రాజానగరం మండలం సంపత్‌నగరంలోని రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్లో జరుగుతున్న ఏపీ అంతర్ జిల్లాల రైఫిల్ షూటింగ్ టోర్నమెంట్ ఆదివారం రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఎంపికైన రాష్ట్ర జట్టును ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి స్వామి ప్రకటించారు. ఓపెన్‌సైట్ కేటగిరిలో అండర్-14 బాలికల విభాగంలో వి.జాగృతిరెడ్డి(వైఎస్ఆర్ కడప), ఎస్.జోహాసిద్రా(తూర్పుగోదావరి), డి.సౌమ్యశ్రీ (పశ్చిమగోదావరి), అండర్ -14 బాలురు విభాగంలో ఎ.లిఖిత్‌రామ్ (పశ్చిమగోదావరి), డి.వేద్‌వీక్షిత్(తూర్పుగోదావరి), వి.తీక్షణసాయి (అనంతపురం) ఎంపికయ్యారని స్వామి తెలిపారు. అండర్-17 బాలికల విభాగంలో ఎం.సాయి ఐశ్వర్య(కర్నూలు), సి.గురుప్రవల్లిక(అనంతపురం), వి.ఫైజాసుల్తానా(వైఎస్ఆర్ కడప), అండర్-17 బాలుర విభాగంలో ఎస్ఎండీ ఉబయిద్(వైఎస్ఆర్ కడప), పి.సాయి సుమేష్(తూర్పుగోదావరి), ఎల్.రామ్‌జిగ్నేష్(కర్నూల్) ఎంపికయ్యారన్నారు. అలాగే అండర్-19 బాలికల విభాగంలో ఎస్‌డీ మహేజమీన్(వైఎస్ఆర్ కడప), ఎం.పల్లవి (కర్నూల్), ఎం.మల్లికాబాయ్(అనంతపురం), అండర్-19 బాలురు విభాగంలో ఏవీ సూర్య రామసంజీవరెడ్డి(వైఎస్ఆర్ కడప), టి.వెంకట అఖిల్ (అనంతపురం), డి.సాయితేజ(తూర్పుగోదావరి) ఎంపికయ్యారన్నారు. ఓవరాల్ చాంపియన్‌లు అనంతపురం, కర్నూల్, వైఎస్ఆర్ కడప జట్లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచాయని స్వామి తెలిపారు. ఓపెన్‌సైట్ కేటగిరిలో ఎంపికైన జట్టు డిసెంబరు 24 నుంచి వచ్చేఏడాది జనవరి ఒకటో తేదీ వరకూ భోపాల్‌లో జరిగే జాతీయపోటీల్లో పాల్గొంటుందని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి స్వామి తెలిపారు. ఓపెన్‌సైట్ కేటగిరిలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఉపవిద్యాశాఖాధికారి నారాయణ, రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ టి.స్వరూప్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి స్వామి, పీఈటీలు పాల్గొన్నారు.

అందరి హృదయాల్లో నిలిచిన రాజబాబు

హాస్య నటుడు రాజబాబు జయంతి

రాజమహేంద్రవరం కల్చరల్, అక్టోబర్ 20: ప్రముఖ హాస్య నటుడు రాజబాబు 88వ జయంతి వేడుకలు ఆదివారం గోదావరి గట్టున ఉన్న రాజబాబు విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. రాజబాబు తమ్ముడు బాబి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు రాజబాబు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రాజబాబు 590 చిత్రాల్లో నటించి అందరి హృదయాల్లో చిరస్థాయిగానిలిచిపోయారన్నారు. రాజబాబు మేనల్లుడు బీఎస్ఎన్ఎల్ వాసు, వెంకటేశ్వరరావు, పట్నాయక్, గణేష్, లక్ష్మీ నారాయణ, మల్లు రవి పాల్గొన్నారు.



హాస్యనటుడు రాజబాబు విగ్రహం వద్ద జయంతి వేడుకలు దృశ్యం

వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి

గండేపల్లి, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గండేపల్లి జాతీయరహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. దీనికి సంబంధించి స్థానికుల కథనం మేరకు గండేపల్లికి చెందిన కాజులూరి రమణ(60) జాతీయ రహదారిపై ఎస్‌బీఐ బ్యాంకువద్ద రోడ్డు దాటుతుండగా వ్యాన్ ఢీకొట్టింది. దీంతో ఆ వ్యక్తి తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలిసిన ఎస్ఐ యువీ శివనాగబాబు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. దీనిపై ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఓ స్వామీ..నీ సేవ చేసే
భాగ్యం ఎవరిదో

అర్చకుల మధ్య ఆధిపత్య వివాదం
నివ్వెరపోయిన భక్తులు
పోలీసులకు ఫిర్యాదు


శ్రీచౌడేశ్వరి సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయం

కొత్తపల్లి, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం ఉప్పాడలో ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీచౌడేశ్వరి సమేత రామలింగేశ్వస్వామి దేవాలయంలో స్వామికి సేవచేసే భాగ్యంపై ఇద్దరు అర్చకుల మధ్య వివాదం గ్రామంలో భక్తుల మధ్య మనోభావాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఏర్పడింది. భక్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ దేవాలయంలో గతంలో పనిచేసిన రమేష్ అనే అర్చకుడికి, ప్రస్తుతం పనిచేసే కప్పగంతుల రవితేజ అనే అర్చకుడికి మధ్య స్వామిచేసే భాగ్యంపై ఒకరికొకరు వివాదాలకు పోతున్నారు. ఈ ఇద్దరు గొడవలకు పోయి స్వామికి కైంకర్యాలు దూరమయ్యే రీతిలో గతంలో అర్చకుడిగా పనిచేసిన రమేష్ గుడికి తాళాలు వేసి వెంట తీసుకెళ్లారని భక్తులు ఆదివారం కొత్తపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరికొద్దిరోజుల్లో కార్తీకమాసం ప్రారంభం కానున్నది. కార్తీకమాసం ప్రారం భం నాటికి ఈ వివాదాన్ని పరిష్కరించి స్వామికి యథా రీతిలో పూజలు చేసుకునే భాగ్యం కల్పించాలని భక్తులు కోరుతున్నారు. ఈ సమస్య పరిష్కారం నిమిత్తం దేవదాయ, ధర్మాదాయశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు కొత్తపల్లి ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

ఉభయగోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్

కాకినాడ సిటీ, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పశ్చిమ-తూర్పుగోదావరి ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్‌ని ఖరారు చేసినట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు అలాగే కృష్ణా-గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను ఎంపిక చేశారు.

దేశభక్తిని పెంపొందించడంలో భారత్ వికాస్ కృషి

ఆచార్య దోర్బల ప్రభాకరశర్మ
కొవ్వూరులో జాతీయస్థాయి బృందగాన పోటీలు


జాతీయ బృందగాన పోటీలలో పాల్గొన్న నాయకులు

కొవ్వూరు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రతి పౌరుడిలో విద్యార్థి దశ నుంచి దేశభక్తిని పెంపొందించడానికి భారత్ వికాస్ పరిషత్ కృషి చేయడం అభినందనీయమని ఆచార్య దోర్బల ప్రభాకరశర్మ అన్నారు. ఆదివారం కొవ్వూరు పరిమి రామారాయుడు రత్తమ్మ కళ్యాణ మండపంలో డాక్టర్ రమేష్ యల్లాప్రగడ అధ్యక్షతన భారత్ వికాస్ పరిషత్ ప్రాంత జాతీయ బృందగాన పోటీలను నిర్వహించారు. హిందీ, తెలుగు, సంస్కృతం, జానపద గీతాల పోటీలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పరిమి రాధాకృష్ణ, డాక్టర్ కేఎస్ఎన్ మూర్తితో కలిసి ప్రభాకరశర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపర్క్, సహయోగ్, సంస్కార్, సేవ సమర్పణ్ పరమావిధిగా విద్యార్థుల్లో దేశభక్తి, సేవాతత్పరతను పెంపొందించడానికి భారత్ వికాస్ పరిషత్ 62 ఏళ్లుగా కృషి చేస్తోందన్నారు. ఈ పోటీల్లో హిందీ, సంస్కృత విభాగాల్లో 8 బృందాలు, తెలుగు, జానపద విభాగాల్లో 9 బృందాలు పాల్గొన్నాయి. ప్రథమ బహుమతి డీఏవీ స్కూల్ అనకాపల్లి, ద్వితీయ బహుమతి విశాఖ వ్యాలీ విశాఖపట్నం, తృతీయ బహుమతి శ్రీప్రకాష్ విద్యానికేతన్ పాయకరావుపేట, మోటివేషన్ బహుమతి డీవీఏ పాఠశాల కొవ్వూరు బృందాలు ఎంపికయ్యాయి. ప్రథమస్థానంలో నిలిచిన డీఏవీ స్కూల్ అనకాపల్లి బృందం హిందీ, సంస్కృత విభాగంలో సౌత్ విభాగం హైదరాబాద్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు.

ఈ పోటీల్లో విశాఖపట్నం, కొవ్వూరు, తుని, అనకాపల్లి, రాజమహేంద్రవరం, కుమారదేవంకు చెందిన విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి గేయాలు ఆలపించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో విశాఖ ప్రాంత అధ్యక్షుడు వంకాయల సన్యాసిరాజు, జీబీవీ సుబ్రహ్మణ్యం, తాడోజు సాయికృష్ణ, సౌత్ రీజియన్ జనరల్ సెక్రటరీ పురుషోత్తమశాస్త్రి, రీజనల్ జాయింట్ సెక్రటరీ ఎంవీవీ సత్యనారాయణ, బి.సుబ్బారావు, భారత్ వికాస్ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

రాజానగరంలో విద్యుత్ హైవోల్టేజ్ సరఫరా

గృహోపకరణాలు దగ్ధం
రూ.10 లక్షలు మేర ఆస్తి నష్టం
పట్టించుకోని విద్యుత్‌శాఖాధికారులు
గగ్గోలు పెడుతున్న వినియోగదారులు


హై ఓల్టేజీతో దగ్ధమైన విలువైన గృహోపకరణాలు

రాజానగరం, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ శాఖాధికారుల నిర్లక్ష్యం కారణంగా తమకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని రాజానగరంలోని వైఎస్సార్ జంక్షన్ సమీపంలోని నివాసితులు వాపోతున్నారు. తమ ప్రాంతంలో రెండు రోజులుగా విద్యుత్ సరఫరాలో లోపాలు తలెత్తుతున్నాయని, సమస్యను పరిష్కరించాలని అధికారులకు మొరపెట్టుకుంటున్నా పట్టించుకోలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తమ ప్రాంతంలో విద్యుత్ హెచ్చుతగ్గులు రావడంతో దాదాపు 15కుటుంబాలకు సంబంధించిన టీవీలు, రిఫ్రిజిరేటర్లు, ఏసీలు, కూలర్లు, ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లు, కంప్యూ టర్లు, ల్యాప్‌లాప్‌లు, పరుపులు తదితర విలువైన గృహోపకరణాలు దగ్ధం కావడంతో సుమారు రూ.10లక్షలు మేర ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితులు చెప్పారు. గత 20 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నామని ఇంతవరకు ఇటువంటి పరిస్థితులు చూడలేదన్నారు. సుమారు 50సార్లుగా అప్పటికప్పుడే హైవోల్టేజీ, వెంటనే లోవోల్టేజీ రావడం వల్లనే ఈ ఇబ్బందులు తలెత్తినట్లు బాధితులు రాయుడు విజయ భారతి, గోకా దేవి, నీలపాల వీర్రాజు, మంద సత్తిబాబు, ప్రగడ సుబ్బారావు తెలిపారు. ఈవిషయమై రాజానగరం విద్యుత్ శాఖ ఏఈ సుధాకర్‌ను వివరణ కోరగా ప్రమాదం జరిగినమాట వాస్తవమే అయితే ఆ ప్రాంతంలో కొంతమంది ఇళ్లకు ఎర్త్‌లు సక్రమంగా లేకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని బదులిచ్చారు.

పాదగయ క్షేత్రంలో
కాంట్రాక్టు లెక్చరర్ల హోమం, పొర్లుదండాలు

పిఠాపురం, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురంలోని పాదగయ క్షేత్రంలో తమను రెగ్యులరైజ్ చేయాలంటూ ఆదివారం గణపతి హోమం నిర్వహించారు. అర్థాంతరంగా నిలిచిపోయిన క్రమబద్దీకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి కావాలని కోరుకుంటూ పురుహూతికాఅమ్మవారికి లెక్చరర్లు పొర్లుదండాలు పెట్టారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ జోక్యం చేసుకుని తమను రెగ్యులరైజ్ చేయడం ద్వారా నాలుగు వేల కుటుంబాల్లో వెలుగులు నింపాలని వారు విన్నవించారు. కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్దీకరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన దశలవారీ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం పిఠాపురం, మంగళగిరి, కుప్పంలో గణపతిహోమాలు నిర్వహించినట్లు గవర్నమెంట్ కాలేజీల కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బీఎస్ఆర్ శర్మ, ప్రధాన కార్యదర్శి బీజే గాంధీ, వర్కింగ్ ప్రెసిడెంట్ దయాకర్‌లు తెలిపారు. కూటమి ప్రభుత్వం స్పందించి తమను రెగ్యులరైజ్ చేయాలని వారు కోరారు. కార్యక్రమాల్లో ఉమ్మడి ఉభయగోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాలుతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కాంట్రాక్టు లెక్చరర్లు పాల్గొన్నారు.


పిఠాపురం పాదగయ క్షేత్రంలో పురుహూతికాఅమ్మవారికి పొర్లుదండాలు పెడుతున్న కాంట్రాక్ట్ లెక్చరర్లు

గిరిజన పసిబిడ్డల ఆరోగ్యానికి రక్షణేది?

డోలీ మోతలే కాదు... పసిబిడ్డల మరణాలూ ఉండొద్దు
ముఖ్యమంత్రి ఎంత చెబుతున్నా మారని వైద్యసేవల తీరు


మృతిచెందిన పసిబిడ్డతో తల్లి (ఫైల్)

(రంపచోడవరం-ఆంధ్రజ్యోతి)

మన్యంలో అసలు డోలీ మోతలు, వైద్యసేవల నిర్లక్ష్యం ఉండొద్దంటూ ఏకంగా కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంత ఏకరవుపెట్టినా ఇక్కడ పరిస్థితులు ఏమీ మారడంలేదు. డోలీ మోతలు నిరోధించడం ఇప్పటి కిప్పుడు సాధ్యం కాకపోవచ్చు, కానీ సకాలంలో ఆసుపత్రు లకు చేరుకున్నా మెరుగైన వైద్యాన్ని పొందలేని దుస్థితిని అల్లూరి మన్యంలోని రంపచోడవరం ఐటీడీఏ పరిధిలోని గిరిజనులు ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రులలో వైద్యులకు కొదవలేకపోయినా, పరిపాలనా వైఫల్యాలతో వారి సేవలకు కొదవ ఏర్పడుతోంది.

మొక్కుబడి వైద్యం

వై.రామవరం మండలం గుర్తేడు పంచాయతీలోని జి.కొత్తూరు గ్రామానికి చెందిన పావని అనే తన మూడు నెలల పసిబిడ్డను తీసుకుని గొలారి దాలిమ అనే మహిళ బుధవారం గుర్తేడు పీహెచ్‌సీకి తీసుకువస్తే, అక్కడ ఏదో మొక్కుబడిగా చూసి అందుబాటులో ఉన్న మందులను ఇచ్చి ఇంటికి పంపించేయగా, అదేరోజు రాత్రి ఆ పసిబిడ్డ మృతి చెందింది. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో పసిపిల్లల కోసం 24 గంటలూ పనిచేసే ఓ విభాగం నడుస్తోందని తెలిసీ కూడా ఆ పసి బిడ్డను మెరుగైన వైద్యం కోసం ఇక్కడకు రిఫర్ చేయకుండా ఆబిడ్డ మరణానికి గుర్తేడు వైద్యులు, సిబ్బంది పరోక్షంగా కారణమయ్యారు.

ప్రాణాపాయస్థితిలో పసిబిడ్డలు

ఇదిలావుండగా అదే గుర్తేడుకు చెందిన కడబాల లింగారెడ్డికి చెందిన పసిబిడ్డను కూడా మూడురోజుల క్రితం అనారోగ్యంతో గుర్తేడు పీహెచ్‌సీకి చేర్చితేపై మాదిరిగానే తోచిన వైద్యంచేసి ఇంటికి పంపించేశారు. ఆ బాలుడి ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఓ ఆశా వర్కర్ సూచనతో తల్లిదండ్రులు రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలి ంచారు. అక్కడ కూడా తోచిన వైద్యం చేసి రాజమండ్రికి తరలించారు. అక్కడ కూడా ఇదే తంతు జరిగి, కాకినాడ ఆసుపత్రికి తరలించారు. ఇపుడు అక్కడ ఆ బిడ్డ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు.

అలంకారంగానే ఆరోగ్య కేంద్రం

ఈ రెండు ఘటనలపై గుర్తేడు సర్పంచ్ దుష్యంతుడు తీవ్రంగా స్పందించారు. తమ గుర్తేడులో ఆరోగ్య కేంద్రం కేవలం అలంకారంగానే మారిందని, పేరుకు మాత్రమే ముగ్గురు వైద్యులు ఉంటారని, వారి సేవలు ఎప్పుడు తవకు అందుబాటులో ఉంటాయో వారికే తెలియదని, ఈ ఘటనలపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దీనిపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేయనున్నట్టు కూడా ఆయన తెలిపారు.ఇవి కేవలం వెలుగులోకి వచ్చినవి మాత్రమే! వెలుగులోకి రాకుండా ఎన్నో పసిబిడ్డల మరణాలు మన్యం నిండా చోటు చేసుకుంటున్నా, మంచి ప్రభుత్వం వచ్చిందన్న ఆశలను అడియాశలను చేస్తూ వైద్య సేవలను ఎటువంటి మౌళిక సదుపాయాలు లేని రోజులకంటే దయనీయ స్థితికి దిగజార్చుతున్నారు.

రత్నగిరిపై సర్వర్‌లు పనిచేయక
నిలిచిన సత్రం గదుల కేటాయింపు

అన్నవరం, అక్టోబరు20 (ఆంధ్రజ్యోతి): అన్నవరం దేవస్థానంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి సర్వర్‌లు పనిచేయక సత్రం గదులు కేటాయింపు నిల్చిపోయాయి. ఒక పక్క పెళ్లిల్లు ఉంటం మరోక పక్క సత్యదేవుని దర్శనానికి వచ్చిన భక్తులు ఇబ్బందులు పడ్డారు. కేవలం రిజర్వేషన్ చేసుకొన్న అన్‌లైన్ బుకింగ్ చేసుకున్న భక్తులకు గదులు కేటాయించారు. మిగతావారు గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. మధ్యాహ్నం మూడున్నర నుంచి రాత్రి 7.30 వరకు ఈసమస్య ఉత్పన్నమైయింది. తరువాత 8గంటల ప్రాంతంలో టెక్నికల్ సిబ్బంది దీన్ని పరిష్కరించిన తరువాత గదులు కేటాయింపు చేపట్టారు. అయితే ఇది అన్నవరం దేవస్థానం తప్పిదం కాదని, దీనికి సాఫ్ట్‌వేర్ వల్ల సమస్య వచ్చిందని అధికారులు తెలిపారు.

హెల్త్ సెక్రటరీల ప్రావిజినల్ సీనియారిటీ లిస్ట్ విడుదల

కాకినాడ క్రైం, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల పరిధిలో గ్రామ, వార్డు హెల్త్ సెక్రటరీల ప్రావిజినల్ సీనియారిటీ లిస్ట్ విడుదల చేసినట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ నరసింహ నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల్లో పనిచేస్తున్న గ్రామ,వార్డు హెల్త్ సెక్రటరీల సీనియారిటీ లిస్ట్ తయారు చేయాల్సిందిగా మంగళగిరి ప్రధాన కార్యాలయంనుంచి ఉత్తర్వులు వచ్చాయన్నారు. మా వద్ద ఉన్న సమాచారం నవీకరణ చేసి సంబంధిత పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ, పీపీ యూనిట్లు మున్సిపల్ కమిషనర్లు, రంపచోడవరం పీవో వారికి ప్రావిజినల్ సీనియారిటీ లిస్ట్ జతచేయడం జరిగిందన్నారు. ఈ లిస్ట్‌లను సంబంధిత అధికారులు పరిశీలించిన తర్వాత సమాచారం సక్రమంగా ఉన్నదీ లేనిదీ పరిశీలించాలని కోరారు. ఏమైనా మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు ఉంటే సోమవారం సాయంత్రం 4 గంటలలోపు నమోదు చేసుకోవాలని కోరారు.

సత్యదేవుడికి రథోత్సవం


టేకురథంపై విహరిస్తున్న స్వామి,అమ్మవార్లు

అన్నవరం, అక్టోబరు 20: రత్నగిరివాసుడైన సత్యదేవుడికి వారాంతపు ఆర్జిత సేవయిన రథోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఉదయం 10గంటలకు స్వామి, అమ్మవార్లను ప్రధానాలయం నుంచి తోడ్కొని వచ్చి టేకురథంపై ఆశీనులు గావించి ప్రత్యేకపూజలు అనంతరం భక్తుల గోవిందనామస్మరణలు, పండితులు మంత్రోచ్చరణల నడుమ తూర్పురాజగోపురం చుట్టూ ప్రదక్షణ గావించారు. హారతులిచ్చి తిరిగి ప్రధానాలయానికి తీసుకెళ్లారు.

కాకినాడ

• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం

ఉచిత వైద్య శిబిరం

పెద్దాపురం, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. స్థానిక బస్‌స్టాండ్ వద్ద ఉన్న విజయలక్ష్మీ హాస్పటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. డాక్టర్లు పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందచేశారు. వైద్యులు డాక్టర్ విజయలక్ష్మీ, డాక్టర్ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామస్వామి వర్ధంతి

పెద్దాపురం, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మాజీ సర్పంచ్ గవరసాన రామస్వామి ఐదో వర్ధంతిని మండలంలోని మర్లావ గ్రామంలో ఆదివారం నిర్వహించారు. జనసేన కాకినాడ జిల్లా ఇన్‌చార్జ్ తుమ్మల రామస్వామి (బాబు), టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుణ్ణం చంద్రమౌళీ హాజరై రామస్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. గవరసాన రాజశేఖర్, దివాకర్, రామస్వామి అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతుల పరిశీలన

సామర్లకోట, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): సామర్లకోట నుంచి కెనాల్ రోడ్డో పెదబ్రహ్మదేవం వరకూ పెద్దపెద్ద గోతులతో ప్రమాద భరితంగా మారిన రోడ్డులో గోతులు పూడ్చివేత పనులను కాకినాడ పార్లమెంటరీ తెలుగు రైతు కమిటీ చైర్మన్ పాలకుర్తి శ్రీనుబాబు తన సొంత నిధులతో చేపట్టగా ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తనయుడు రంగనాగ్ ఆదివారం పరిశీలించారు. శ్రీనుబాబును అభినందించారు. శనివారం చేపట్టిన పనులు ఆదివారం హుస్సేన్‌పురం వద్దకు చేరాయి. మాజీ ఎంపీపీ కొండపల్లి కృష్ణమూర్తి, చల్లా బుజ్జి పాల్గొన్నారు. మరో 2 రోజులు ఈ రోడ్డో పనులు నిర్వహించి పూర్తి చేస్తామని శ్రీనుబాబు తెలిపారు.

దుర్గమ్మకు ప్రత్యేక పూజలు

సామర్లకోట, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అచ్చంపేటలో గ్రామదేవత దుర్గమ్మవారికి ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తనయుడు రంగనాగ్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగనాగ్‌కు ఆలయ కమిటీ ప్రతినిధులు సాదరంగా స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి వేదాశీస్సులతో ప్రసాదాలు అందజేశారు. టీడీపీ నాయకులు ముమ్మిడి సూరిబాబు, వింటి బాబ్జీ, వెంకన్నబాబు పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించాలి'

సర్పవరం జంక్షన్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): తిమ్మాపురం శివారు మారుతీనగర్‌లో నెలకొన్న అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు. ఆదివారం సాయంత్రం స్థానిక మారుతీనగర్‌లో కాలనీ పెద్దలు ఏర్పాటు చేసిన సమావేశానికి గ్రామ సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ పాల్గొన్నారు. గ్రామ పెద్దలు సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ, సత్యప్రసాద్, చాముండేశ్వరరావు మాట్లాడుతూ సరైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలేక వాడకం, వర్షం నీరు నిల్వ ఉండిపోతుందని బయటకెళ్లే సౌకర్యం లేదన్నారు. నిల్వ నీరు బయటకు వెళ్లేందుకు తూరలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, కరెంటు సమస్య ఉందన్నారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని సర్పంచ్ హామీఇచ్చారు.

కత్తితో వ్యక్తి హల్‌చల్

పిఠాపురం, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గోల్డ్‌మార్కెట్‌లో ఒక వ్యక్తి కత్తి పట్టుకుని హల్చల్ చేశాడు. సత్తిబాబు(56) అనే వ్యక్తి ఇంటింటా తిరుగుతూ పాలు పోసేవాడు. కొంతకాలంగా మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్నాడు. శనివారం రాత్రి కత్తి పట్టుకుని తిరుగుతుండడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. సీసీ పుటేజీ ఆధారంగా స్థానికులు పిఠాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు సత్తిబాబును అదుపులోకి తీసుకుని కత్తిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సత్తిబాబును కుటుంబసభ్యులకు అప్పగించారు. అతడిని బయటకురాకుండా చూడాలని కుటుంబసభ్యులు, పోలీసులను స్థానికులు కోరారు.

పేలిన ట్రాన్స్‌ఫార్మర్



మంటలు వస్తున్న దృశ్యం

గొల్లప్రోలు రూరల్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు మండలం వన్నెపూడిలోని పాతపంచాయతీ కార్యాలయం కోనేరు వద్ద గల ట్రాన్స్‌ఫార్మర్ ఆదివారం రాత్రి పేలిపోయి మంటలు చెలరేగాయి. దీంతో సమీప వంలో కూర్చొన్న వారు భయాందోళనలకు గురై పరుగులు తీశారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయి గ్రామమంతా అంధకారంలో చిక్కుకుంది.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

కార్పొరేషన్(కాకినాడ), అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు.



మంత్రిని కలిసిన అనంతలక్ష్మి దంపతులు

'అభివృద్ధికి సహకరించాలి'

సర్పవరం జంక్షన్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ఐదేళ్ల పాలనలో రూరల్ నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధికి నోచుకోలేదని, ప్రజలకు అవసరమైన పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కాకినాడ రూరల్ నియోజకవర్గ టీడీపీ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మిలు మంత్రి నారాయణను కోరారు. ఆదివారం విజయవాడ కార్యాలయంలో జిల్లా ఇన్‌చార్జిమంత్రిగా నియమితులైన మంత్రి పి.నారాయణను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. నియోజవర్గంలో నిలిచిపోయిన పలు అభివృద్ధి, అసంపూర్తి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని మంత్రి హామీఇచ్చారు. మాజీ జడ్పీటీసీ బుంగా సింహాద్రి, పార్టీ నాయకులు బొజ్జ సాంబశివరావు,కె.నరసింగరావు ఉన్నారు.

వరద బాధితులకు విరాళం

గొల్లప్రోలు, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): టైలర్ల సమస్యలు పరిష్కారానికి సమష్టిగా పోరాటం చేయడంతో పాటు ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటామని జైగణేశా టైలర్స్ ప్రాథమిక సహకార సంఘం(సొసైటీ) ప్రతినిధులు తెలిపారు. గొల్లప్రోలు స్వామి వివేకానంద జ్ఞానమందిరంలో ఆదివారం జరిగిన సంఘ సమావేశంలో వరద బాధితుల కోసం సేకరించిన రూ.6,760లను రాష్ట్రప్రభుత్వానికి పంపేందుకు గానూ టైలర్స్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు మల్లిఖార్జునరావుకు అందజేశారు. సమావేశంలో సొసైటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బత్తుల కొండలరావు, కూరాకుల పాపారావు, ఉపాధ్యక్షుడు పెనుగొండ రాజు, కోశాధికారి సాధనాల రాము తదితరులు పాల్గొన్నారు.

సినీ సంగీత విభావరి

పోర్టుసిటీ (కాకినాడ), అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): కోన విజయభాస్కరరావు మెమోరియల్ మ్యూజిక్ అసోసియేషన్ పదో వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సినీ సంగీత విభావరి సంగీతాభిమానులను అలరించింది. ఆదివారం రాత్రి వెంకటరత్నం దంటు కళాక్షేత్రంలో ప్రముఖ సంగీత విద్వాంసురాలు పెద్దాడ సూర్యకుమారి జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దంటు కళాక్షేత్రం అధ్యక్షుడు దంటు భాస్కరరావు, ప్రముఖ సంఘ సేవకులు ముంజులూరి విశ్వేశ్వరరావును ఘనంగా సత్కరించారు. బిరుదా ప్రభాకర్ నేతృత్వంలో కళాకారులు శివాజీరావు, బాబీ, భానుప్రకాష్, మురళి, వాణి సవిత, సురభి, లలిత, రేణుక, వైష్ణవి, జోషిక, లిఖిత సంగీత విభావరిలో పాటలను ఆలపించారు. కార్యక్రమంలో డాక్టర్ రావుల శ్రీరామ్, డాక్టర్ ముళ్లపూడి నాగేశ్వరరావు, మార్ని జానకిరామ్‌చౌదరి, విళ్ల మంగపతిరావు, నక్కా వీరన్న, మారిశెట్టి సత్యనారాయణమూర్తి ఉన్నారు.

రోటరీ డిస్ట్రిక్ట్ సెమినార్

కాకినాడ సిటీ, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): ఒక వ్యక్తిగా చేయలేని ఎన్నో మంచి పనులను రోటరీ ఫౌండేషన్ ద్వారా చేయవచ్చని రోటరీ ఫౌండేషన్ ట్రస్టీ చైర్ భరత్ పాండ్య అన్నారు. సూర్యకళామందిరంలో రోటరీ క్లబ్ కాకినాడ ఆధ్వర్యంలో 'విశ్వాసం' పేరిట ది రోటరీ ఫౌండేషన్ డిస్ట్రిక్ట్ సెమినార్ ఆదివారం నిర్వహించారు. దీనికి రోటరీ క్లబ్ కాకినాడ అధ్యక్షుడు పోలిశెట్టి ఈశ్వరరావు అధ్యక్షత వహించగా పాండ్య ముఖ్యఅతిథిగా ఆర్ఆర్ఎఫ్‌సీ మంజునాథ్‌శెట్టి విశిష్టఅతిథిగా, రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎం.వెంకటేశ్వరరావు గౌరవఅతిథిగా విచ్చేశారు. ఏఆర్ఆర్ఎఫ్‌సీ శరత్‌బాబు, క్లబ్ కార్యదర్శి తాడాల బుజ్జి, పాస్ట్ గవర్నర్ వి.భాస్కర్‌రామ్, దత్తా సుబ్బారావు, కే.ఆంజనేయమూర్తి, ఎల్.సత్యనారాయణ, ఎస్‌వీఎస్‌రావు, వీరభద్రా రెడ్డి, బాబీ, చోడవరం మూర్తి, కె.చక్రవర్తి ఉన్నారు.

గ్రావెల్‌తో ట్రాక్టర్ సీజ్

గొల్లప్రోలు రూరల్, అక్టోబరు 20: అనుమతులు లేకుండా గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్‌ను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. మండలంలోని చెందుర్తి శివారు వజ్రకూటం వద్ద పోలవరం గట్లు నుంచి గ్రావెల్‌ను తవ్వి తరలిస్తున్నారన్న సమాచారంతో దుర్గాడ రోడ్డులో తహశీల్దార్ సత్యనారాయణ ఆదేశాలతో వీఆర్వోలు తనిఖీలు చేపట్టి గ్రావెల్‌తో వస్తున్న ట్రాక్టర్‌కు అనుమతులులేకపోవడంతో స్వాధీనం చేసుకుని గొల్లప్రోలు పోలీసుస్టేషన్‌కు తరలించారు.

కూటమి ప్రభుత్వంతోనే గ్రామాభివృద్ధి

ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప

సామర్లకోట, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్య మని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మండలంలోని వేట్లపాలెం గ్రామంలో పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రూ.45 లక్షల వ్యయంతో 2 సీసీ రోడ్ల నిర్మాణ పనులకు రాజప్ప కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు. గోలి శ్రీరామ్, గుమ్మళ్ళ రామకృష్ణ ఆధ్వర్యంలో కొత్తచెరువు వద్ద ఏర్పాటుచేసిన బహిరంగసభలో రాజప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రతీ నియోజకవర్గంలో రూ.20 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు నిర్మిస్తున్న ఘనత దక్కించుకుందన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రతీ గ్రామంలోనూ సిమెంట్‌రోడ్లు, కమ్యూనిటీ భవనాలు నిర్మించామన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పల్లెపండుగ కార్యక్రమాల్లో భాగంగా కేవలం వంద రోజులలోనే అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. బీసీ కాలనీ కొత్త చెరువు వద్ద రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను, జొన్నలదొడ్డి ఆరిజన్ పాఠశాల రోడ్డులో రూ.25లక్షల వ్యయంతో సీసీరోడ్డు పనులకు ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు.



సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప

గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మాజీ ఎంపీపీ కొండపల్లి కృష్ణమూర్తి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సభలో సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరక్టర్ తుమ్మల పద్మజ, జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నున్న రామకృష్ణ, గుమ్మళ్ళ రామకృష్ణ, సర్పంచ్ చిల్లే వెంకటలక్ష్మి, ఉపసర్పంచ్ గోలి శ్రీరామ్, బి.సత్తిబాబు ప్రసంగించారు. కార్యక్రమంలో పాలచర్ల రేవతీ సతీష్‌కుమార్, కొప్పిశెట్టి జగన్ పంచాయతీ కార్యదర్శి సునీల్, డ్వాక్రా ఏపీఎం జగదీశ్వరి, కెఆర్‌కె.చౌదరి, వై.రామకృష్ణ తదితరులు ఉన్నారు.

అభివృద్ధే పరమావధి

కరప, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కాకినాడరూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పేర్కొన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆయన కూటమి నాయకులు, అధికారులతో కలిసి కొరుపల్లి, జడ్.బావారం, గొడ్డటిపాలెం, వలసపాకల, వేములవాడ గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు భూమిపూజ, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పనిచేస్తున్నారన్నారు. మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, కటకంశెట్టి బాబి, నులుకుర్తి వెంకటేశ్వరరావు, పెంకే శ్రీనివాసబాబా, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, పీజీ సత్యనారాయణ, బండారు మురళి, దేవు వెంకన్న, బోగిరెడ్డి కొండబాబు, బోగిరెడ్డి గంగాధర్, సర్పంచ్ గోన అనూష, ఎంపీడీవో మట్టపర్తి అనుపమ, ఎస్ఆర్ ఈజీఎస్ ఏపీవో జీవీ రమణ కుమార్, పంచాయతీరాజ్ ఏఈ గండ్రేటి శైలజ, ఈవోపీఆర్డీ సలాది శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కొరుపల్లి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నానాజీ

అభివృద్ధిని చేతల్లో చూపిస్తున్న ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న వర్మ

పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): వైసీపీ పాలనలో గ్రామాల్లో నిర్వీర్యమైన అభివృద్ధిని కూటమి ప్రభుత్వం చేతల్లో చూపిస్తున్నదని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. పిఠాపురం టీడీపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామపంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి గుర్తించిన పనులను దశల వారీగా చేపట్టేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నిర్ణయించారని చెప్పారు. పవన్ చొరవతో పిఠాపురం నియోజకవర్గంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.10కోట్లు పైగా నిధులు మంజూరయ్యాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.4,500కోట్లుతో 13వేల గ్రామ పంచాయతీల్లో 30వేల రోడ్డు పనులకు భూమి పూజ చేసి ప్రారంభించడం జరిగిందని చెప్పారు. ఇది దేశ చరిత్రలోనే రికార్డుగా నిలిచిపోతుందని చెప్పారు. 2014-19 మధ్య టీడీపీ హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉండగా నియోజకవర్గంలో 70శాతం రహదారులను సీసీరోడ్లుగా అభివృద్ధి చేశామని తెలిపారు. సమావేశంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



సీనియర్ సిటిజన్స్‌తో మాట్లాడుతున్న సీఐ

సర్పవరం జంక్షన్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): సమాజంలో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నేరగాళ్లు పలు పద్ధతుల్లో ఆర్థిక నేరాలు, మోసాలకు పాల్పడుతున్నారని, సైబర్ నేరాల పట్ల అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని సర్పవరం పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వో బొక్కా పెద్దిరాజు కోరారు. ఆదివారం రమణయ్యపేట బోట్‌క్లబ్ పార్కులో బోట్‌క్లబ్ వాకర్స్ సంఘం అధ్యక్షుడు అడబాల రత్నప్రసాదరావు ఆధ్వర్యంలో రిటైర్డు ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్‌కు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సెల్‌ఫోన్లలో అవతలి వ్యక్తి ఎవరో తెలియకుండా మాట్లాడరాదని తద్వారా నేరగాళ్ల బారిన పడవద్దన్నారు. సైబర్ నేరాగాళ్ల బారిన అన్ని వర్గాలవారు పడుతున్నారన్నారు. ఎవరికీ మీ వ్యక్తిగత సమాచారం ఫోన్‌లో చెప్పడం, ఫేస్‌బుక్, వాట్సాప్‌లో పోస్ట్ చేయడం వంటివి చేయరాదన్నారు. ఓటీటీ చెప్పమనడం, జూదం, బెట్టింగ్, ఆన్‌లైన్ రుణాలు తదితర మోసాలు అధికంగా జరుగుతున్నాయని, ఎవరైనా ఫోన్ చేసి ఓటీటీ చెప్పమని, బ్యాంకు అధికారులం, ఆదాయ పన్నుఅధికారులమంటూ కాల్ చేస్తే వారికి ఏ సమాచారం ఇవ్వ వద్దన్నారు. వాకర్స్ సంఘం అధ్యక్షుడు అడబాల రత్నప్రసాదరావు ఆధ్వర్యంలో సీఐను సత్కరించారు.

'సమస్యల పరిష్కారానికి సమష్టి కృషి'

గొల్లప్రోలు రూరల్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధ్యాయులు, విశ్రాం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సమష్టి కృషి చేద్దామని కమర్షియల్ ట్యాక్స్ డిప్యూటీ కమిషనర్ నూకరాజు, పీసేవ వ్యవస్థాపక అధ్యక్షుడు చామంతి నాగేశ్వరరావు, అధ్యక్ష, కార్యదర్శులు చందు బాబు, రమేష్ పిలుపునిచ్చారు. గొల్లప్రోలు మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో ఆదివారం జరిగిన పిఠాపురం నియోజకవర్గ ఎంప్లాయిస్ వేల్ఫేర్ అసోసియేషన్ సమావేశంలో వారు మాట్లాడారు. సంఘం ద్వారా ఇప్పటికే పలు సమస్యలు పరిష్కరించామని తెలిపారు. ఉద్యోగులకు సంబంధించిన పలు అంశాలను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ కృష్ణతేజ ద్వారా డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్లినట్టు చెప్పారు. పిఠాపురం-సామర్లకోట రోడ్డు పునర్నిర్మాణానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. నవంబరు రెండవ వారంలో నియోజకవర్గ స్థాయిలో కార్తీక వనసమారాధన నిర్వహించాలని తీర్మానించారు. పదవీ విరమణ చేసిన 16మంది ఉద్యోగ, ఉపాధ్యాయులను సన్మానించారు. సమావేశంలో సంఘ ప్రతినిధులు ప్రసాద్, పుష్యమికీర్తి, రవీంద్ర, ఆకెళ్ల శ్రీనివాస్, దాడి పద్మనాభం, సీతారామరాజు పాల్గొన్నారు.

'తాళ్లరేవు మండలాన్ని అభివృద్ధి చేయాలి'

తాళ్లరేవు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): రిలయన్స్ సంస్థ తాళ్లరేవు మండలాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధి చేయాలని, ప్రతీ ఇంటికి గ్యాస్ పైపులైను ఇవ్వాలని సీపీఎం జిల్లా కన్వీనర్ మోర్త రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం ప్రజాసంఘాల కార్యాలయంలో సీపీఎం పార్టీ 3వ మండల మహాసభ వల్లు రాజబాబు అధ్యక్షతన జరిగింది. సీపీఎం జిల్లా నాయకులు దువ్వా శేషుబాబ్జి, కమిడి సత్యశ్రీనివాస్ ముఖ్యఅతిథులుగా హాజరై సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. తాళ్లరేవు మండల సీపీఎం కన్వీనర్‌గా టేకుమూడి ఈశ్వరరావును ప్రకటించారు. సీపీఎం నేతలు మాట్లాడుతూ భవిష్యత్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థ తాళ్లరేవు మండల ప్రజలకు ఉచితగ్యాస్, విద్య, వైద్యం సదుపాయాలను అందించాలన్నారు. సీఎస్ఆర్ నిధులతో శ్మశానవాటికను అభివృద్ధి చేయాలన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేయకుంటే ఉద్యమానికి సిద్ధపడాలన్నారు. సీపీఎం నేతలు పాల్గొన్నారు.

డిసెంబరు 1న కాపు కార్తీక వనసమారాధన

సర్పవరం జంక్షన్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): కాపు కార్తీక వనసమారాధన కార్యక్రమం డిసెంబరు 1న నిర్వహించనున్నట్టు జయప్రదం చేసేందుకు కృషి చేయాలని కాపు సద్భావన సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు కోరారు. ఆదివారం ఎన్ఎఫ్‌సీఎల్ రోడ్డులో శుభం కాపు కల్యాణ మండపంలో కాపు సద్భావన సంఘం సభ్యుల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ జిల్లా కాపు, తెలగ, బలిజ, ఒంటరి సోదరుల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సంఘం పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో ఎన్నికైన కాపు సామాజిక వర్గం ఎమ్మెల్యే ఎంపీలు, మంత్రులకు అభినందన సత్కారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు బసవా ప్రభాకరరావు, ఎం పట్టాభిరామయ్య, సీతయ్యదొర, కె.శ్రీను, బిందాని సురేష్, ఎం.సత్యనారాయణ, డి.శ్రీనివాస్, ఎవీవీ సత్యనారాయణ, ఎల్.రామ్మోహనావు, ఎస్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన కొండమూరి



పుష్పగుచ్ఛం అందజేస్తున్న కొండమూరి

కాకినాడ సిటీ, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): కాకినాడ జీజీహెచ్ అభివృద్ధి కమిటీ(హెచ్‌డీఎస్) మెంబర్‌గా నియమితులైన డాక్టర్ కొండమూరి సత్యనారాయణ కలెక్టర్ షాన్‌మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జేసీ రాహుల్ మీనాను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన మాట్లాడుతూ జీజీహెచ్‌లో తొమ్మిదేళ్ల అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేసిన అనుభవం ఉందన్నారు. తన సేవలను గుర్తించి ఈ పదవి లభించేలా సిఫారసు చేసిన కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కనకదుర్గమ్మ శోభాయాత్ర

గొల్లప్రోలు, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కరణంగారితోటలో నిలిపిన కనక దుర్గమ్మ శోభాయాత్ర ఆదివారం సాయంత్రం వైభవంగా జరిగింది. పూలతో అలంకరించిన ట్రాక్టర్‌పై కనకదుర్గమ్మ వేషధారుడిని ఉంచి దేవతామూర్తుల వేషధారులు వెంట రాగా పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. దేవతామూర్తుల వేషధారణలు, శక్తి వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భవానీదీక్షదారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



దేవతామూర్తుల వేషధారణలు

వీధి దీపాల వెలుగేది?

ప్రజల కోసం ఏర్పాటు చేసిన వీధి దీపాలు వెలగడం లేదు. ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన వీటిని పట్టించుకునేవారు కరువయ్యారు. చీకటిలో ఎంతో ఉపయోగపడతాయి అనుకుంటే ఇవి సరిగ్గా వెలగకపోవడంతో ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో పలుచోట్ల వీధి దీపాల పరిస్థితిపై ఆంధ్రజ్యోతి ఆదివారం రాత్రి ప్రత్యేక పరిశీలన చేసింది.



పిఠాపురం పాతబస్టాండు సమీపంలో సెంట్రల్ లైటింగ్‌లో వెలగని లైట్లు



పిఠాపురం మండలం గోకివాడ ఎస్సీ పేటలో అంధకారంగా ఉన్న వీధి



కరప ప్రధాన రహదారిలో సరిగ్గా వెలగని లైట్లు



సామర్లకోట రైల్వే స్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్‌ల మధ్య వెలగని హైమాస్ట్ లైట్



పెద్దాపురం రోడ్‌లో వెలగని స్ట్రీట్ లైట్

'లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు'



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న వెంకన్నరాయచౌదరి

కరప, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): వేళంగి లయన్స్ క్లబ్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు క్లబ్ చైర్మన్ చుండ్రు వెంకన్నరాయచౌదరి తెలిపారు. వేళంగిలో శ్రీనివాసా నర్సింగ్ హోమ్‌లో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెడోఫాం, టెక్సాన్ మందులు కంపెనీల సౌజన్యంతో ఏర్పాటుచేసిన వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. డాక్టర్ భీమల దుర్గాప్రసాద్, డాక్టర్ బొండా సూర్యారావు, డాక్టర్ బొండా వెంకన్నరావులు రోగులకు బీపీ, షుగర్, ఇతర వైద్యపరీక్షలు నిర్వహించి నెలకు సరిపడ మందులను ఉచితంగా అందజేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ వేళంగి కోశాధికారి మెర్ల రాజేంద్ర, కార్యదర్శి ఇళ్ల ఆదేష్, సభ్యులు బొడ్డు భాస్కరరామన్, చుండ్రు శ్రీధర్, పాతూరి శ్రీహరి ఎం.ప్రసాద్, బొండా చంటిబాబు, కుంచే సుబ్రహ్మణ్యేశ్వరరావు, నున్న సూరిబాబు, సుం కర చంటి, శీరమ్ గంగన్న ఉన్నారు.

క్రీడాకారులకు అభినందన

కాకినాడ అర్బన్, అక్టోబరు 20: బ్యాడ్మింటన్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను శిక్షణ ఇచ్చిన కోచ్‌ను డీఎస్‌ఏ సీఈవో శ్రీనివాసకుమార్ ఆదివారం అభినందించారు. ఈనెల 18న అమలాపురంలో అండర్-17 విభాగంలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన కాకినాడ డీఎస్ఏలో శిక్షణ పొందిన వై.రేణుకాదేవి, జి.కవిత, పి.లక్ష్మి మొదటి, రెండు, ఐదో స్థానాలు దక్కించుకున్నారు. మలికిపురంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్నారు. వారితోపాటు కోచ్ సత్తి చిన్నారిని అభినందించారు.

ఆటోలో తరలిస్తున్న పశుమాంసం స్వాధీనం

గొల్లప్రోలు రూరల్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): ఆటోలో తరలిస్తున్న పశుమాంసాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్టు చేశారు. గొల్లప్రోలు మండలం చెందుర్తి శివారు కొత్త వజ్రకూటం వద్ద పశువులను వధించి మాంసాన్ని అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో ఆదివారం ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహించారు. ఆటోలో తరలిస్తున్న 200కిలోల పశుమాంసాన్ని ఆటోతో సహా స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి చెందుర్తికి చెందిన కట్టమూరు ప్రసన్నకుమార్ అలియాస్ జగన్, దొండపాటి అప్పారావు, కాకాడ ఉదయకుమార్‌ను అరెస్టు చేశారు. గొల్లప్రోలు పోలీసులు కేసు నమోదు చేశారు.

గుర్రంపాలెంలో పెళ్లికానుక అందజేత

జగ్గంపేట, అక్టోబరు 20: మండలంలో గుర్రంపాలెంలో బి.సత్యనారాయణ, నాగమణి దంపతులు కుమార్తె నాగం మణికంఠ స్వామిల వివాహ వేడుకకు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ హాజరై జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పెళ్లికానుకగా రూ.20వేలు చెక్కును అందించారు. కార్యక్రమంలో రేఖబుల్లిరాజు, ఫౌండేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • దేవీపట్నం • రాజవొమ్మంగి • అడ్డతీగల • గంగవరం • వై రామవరం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

నేటికీ పరిష్కారంకాని పోలవరం సమస్యలు

● మూడు సంవత్సరాల నుంచి అద్దె ఇళ్లల్లోనే జీవనం
● పూర్తికాని ఆర్అండ్ఆర్ కాలనీలు


గోకవరంలో మధ్యలో నిలిచిపోయిన దేవీపట్నం గ్రామ ఆర్అండ్ఆర్ కాలనీ

దేవీపట్నం, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టు కట్టడంతో ఒక్క దేవీపట్నం మండలంలోనే సు మారు 44 గ్రామాలు ముంపునకు గురైన విషయం తెలిసిందే. ఆయా గ్రామాల నిర్వాసితుల కోసం ప్రభుత్వం ఎగువ ప్రాంతంలో ఆర్అండ్ఆర్ కాలనీలను నిర్మించి వారికి ప్యాకేజీలు ఇచ్చారు. చాలా వరకు ఆర్అండ్ఆర్ కాలనీల్లో మౌలిక వసతులు కల్పించలేకపోయారు. అర్హులైన వారికి ప్యాకేజీలు ఇవ్వడంలో గత ప్రభుత్వం వెనుకడుగు వేసింది. దీంతో ఏళ్లు గడుస్తున్నా పోలవరం నిర్వాసితుల సమస్యలు తీరే మార్గమే కనిపించడంలేదు. గతంలో టీడీపీఅధికారంలో ఉన్నప్పుడు ఆర్అండ్ఆర్ కాలనీలు వేగంగా నిర్మించి ప్యాకేజీల విషయంలో అన్ని సక్రమంగా చేపట్టారు. వైసీపీ అధికారం చేపట్టాక పోలవరం నిర్వాసితుల కష్టాలు మొదలయ్యాయి. దీంతో నిర్వాసితులు ప్రస్తుత కూటమి ప్రభుత్వం తమకు న్యాయం చేస్తుందని వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

పోలవరం నిర్వాసితుల సమస్యలు

చాలావరకు ఆర్అండ్ఆర్ కాలనీల్లో కనీస మంచినీటి సరఫరా లేదు. ఆక్రమణలో ఉన్న భూములను ఇవ్వడం వల్ల ఎన్నో గొడవలు జరుగుతున్నాయి. ముఖ్యంగా తా ళ్ళూరు గ్రామ ప్రజలకు భూమికి భూమి ఇవ్వలేకపోయారు. తాళ్లూరు ప్రజల కోసం నిర్మించిన కాలనీ మురుగునీటితో నిండిపోయింది. మొదటి ఫేజ్‌లో ఉన్న గ్రామాలకు సరైన పునరావాసం లేదు. ఇప్పటికీ అర్హులు ఆర్ అండ్ఆర్ ప్యాకేజీ కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. గోకవరం శివారు గంగాలమ్మతల్లి ఆలయ సమీపంలో దేవీపట్నం గ్రామానికి నిర్మిస్తున్న పునరావాసకాలనీ మధ్యలోనే నిలిచిపోయింది. దేవీపట్నం పునరావాస కాలనీలో వివాదంలో ఉన్న 9 ఎకరాల ఇళ్ల స్థలాన్ని కాంట్రాక్టర్‌కు అప్పగించి ఇళ్ల నిర్మాణం చేపట్టాలి. పెండింగ్‌లో ఉన్న ముంపు గ్రామాల ఇళ్లకు నష్టపరిహారం ఇప్పిం చాలి. అర్హులుగా గుర్తించినప్పటికీ ఆర్అండ్ ఆర్ ప్యాకేజీ అకౌంట్ కాలేదు. దేవీపట్నం, పూడిపల్లి గ్రామాలకు చెందిన గిరిజనేతరుల ఇళ్ల నిర్మాణం పూర్తికాకపోవడంతో 2019 నుంచి అద్దె ఇళ్లలో ఉంటున్న వారికి అద్దెలు చెల్లించాలి. గిరిజన, గిరిజనేతర నిర్వాసిత రైతులకు ఇవ్వాల్సిన భూమి నష్టపరిహారం ఇవ్వాలి. అన్ని పత్రాలు ఉన్న సుమారు 1200 మందిని ఇంకా అర్హులుగా గుర్తించలేదు. వారిని వెంటనే అర్హులుగా గుర్తించాలి. దేశ జీవనాడిగా పేరు పొందాల్సిన పోలవరం ప్రాజెక్టు కోసం సర్వస్వం త్యాగం చేసిన అమాయక గిరిజనులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

'ఆదివాసీ హక్కుల సాధనకు పోరాడాలి'

కూనవరం, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): ఆదివాసీ సోదరులంతా కొమరంభీం స్ఫూర్తితో ఆదివాసీ హక్కుల సాధనకు పోరాడాలని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్ అన్నారు. ఆదివాసీ ఆరాధ్య దైవం కొమరంభీం జయంతి వేడుకలు గ్రామగ్రామాన నిర్వహించాలన్నారు. గిరిజన చట్టాలు ప్రతీఒక్కరూ గౌరవించాలన్నారు. ఏజెన్సీలో పీసా చట్టాలకు అనుగుణంగా వైన్ షాపులు నిర్వహించాలన్నారు. పీసా చట్టం అనుమతి లేనిదే మద్యం షాపులకు అనుమతి ఇవ్వవద్దన్నారు. ఎవరైనా గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ఆదివాసీల పక్షాన మరింత పోరాటానికి సిద్ధమన్నారు. కార్యక్రమంలో జేఏసీ మండలాధ్యక్షుడు సోడే ముత్తయ్య, పూసం వేణు, గోపా ల్, వినోద్, రాజశేఖర్, సోడే అర్జున్ పాల్గొన్నారు.

జీవో నెం.3ని అమలు చేయాలి

చింతూరు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): జీవో నెం.3ని అమలు చేయాలని కల్లేరుకు ఆదివాసీలు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఆదివారం వారంతా ఆదివాసీ పెద్దల తో కల్లేరులో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పొడియం నారాయణ, సోడె పొద్దయ్య మాట్లాడారు. కూటమి ప్రభుత్వం జీవో 3ని అమలు దిశగా చర్యలు చేపట్టి ఆదివాసీ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. మన్యంలో నూటికి నూరు శాతం ఉద్యోగాలు ఆదివాసీలకే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ జిల్లా కార్యదర్శి సోడెమురళి, కుంజా నారాయణ పాల్గొన్నారు.


జీవో నెం.3ని అమలు చేయాలని ఆందోళన చేస్తున్న కల్లేరు ఆదివాసీలు

వరద బాధితులకు దుస్తుల పంపిణీ

చింతూరు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): చింతూరు మండలం కుమ్మూరుకు చెందిన 50 వరద బాధిత కుటుంబాలకు టీడీపీ నాయకులు ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. రంపచోడవరం మాజీ సర్పంచ్ వై.నిరంజనీదేవి చింతూరులో వరద బాధితుల పరిస్థితి తెలుసుకొని తన వంతు సహకారంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పొదిలి రామారావు, ముత్యాల శ్రీరామమూర్తి, అనిగి చంద్రయ్య. తదితరులు పాల్గొన్నారు.


వరద బాధితులకు దుస్తులు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

'కరెంటు ఉచ్చు వేస్తే కఠిన చర్యలు'

మోతుగూడెం, అక్టోబరు 20: ఎస్పీ అమిత్‌బర్దర్, చింతూరు ఏఎస్పీ పంకజ్‌కుమార్ మీనా, చింతూరు సీఐ టి.దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు డొంకరాయి ఎస్ఐ శివకుమార్ వారపు సంతలో కరెంటు ఉచ్చుపై అవగాహన సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ అడవి జంతువుల కోసం కరెంటు ఉచ్చులు వేయడంవల్ల మనిషి ప్రాణాలు పోయే ప్రమాదం వస్తుందన్నారు. కరెంటు ఉచ్చులు వేస్తే పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు పంపిస్తారన్నారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

ఆహ్లాదం మాటున ప్రమాదం!

తుని, తొండంగి మండల రహదారుల్లో పెరిగిన ముళ్లపొదలు, మొక్కలు
భయపడుతున్న వాహనదారులు


తొండంగి మండలం సీతారాంపురం సమీపంలో రహదారికి ఇరువైపులా పెరిగిన ముళ్లచెట్లు


తుని మండలం కొలిమేరు మార్గంలో ముళ్ల పొదలతో మూసుకుపోయిన మలుపు రోడ్డు

తొండంగి, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): రహదారులకు ఇరువైపులా పెద్ద ఎత్తున పెరిగిన ముళ్ల పొదలు ప్రయాణికులను భయపెడుతున్నాయి. చాలాకాలంగా రహదారుల నిర్వహణను విస్మరించడంతో అడవిని తలపించే విధంగా ముళ్లచెట్లు పెరిగి వాహనదారులకు ఇబ్బందిని కలిగిస్తు న్నాయి. మండలంలో ఏకొత్తపల్లి సీతారాంపురం,కొమ్మనాపల్లి రహదారిలో భారీగా ముళ్లపొదలు ఇరువైపులా పెరిగి రహదారి పైకి చేరడంతో ప్రయాణికులు వాటిని తప్పించుకునివెళ్లడానికి యాతన పడవలసి వస్తోంది. ఇదే మార్గంగుండా ప్రతిరోజు స్కూల్ బస్‌లు వెళ్తుండడంతో చిన్నారుల కళ్లకు ముళ్ళపొదలు తగిలే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. రహదారులు భవనాల శాఖ సిబ్బంది వీటిని తొలగించవలసి ఉన్నా వీటి వైపు చూసిన దాఖలా లేదు. రహదారి మార్జిన్‌లో మొలచిన ముళ్ల తుప్పలు రహదారి మీదకు వచ్చినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. తొండంగి, హెచ్ కొత్తూరు రహదారిలోను ముళ్లపొదలు భారీగా పెరిగి ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. వీటిని తొలగించకపోతే అడవిని తలపించే మాదిరిగా చెట్లు పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, సిబ్బంది తక్షణం తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

తుని రూరల్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ రోడ్లలో మలుపులు ప్రమాదకరంగా మారాయి. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లకు ఇరువైపులా మొక్కలు ఏపుగా మారాయి. దీంతో పచ్చటి ఆహ్లాదం మాటున ప్రమాదం పొంచి ఉంది. మండలంలో కుమ్మరి లోవ నుంచి కొలిమేరు వెళ్లే రోడ్డు, హంసవరం నుంచి హెచ్ కొత్తూరు వెళ్లే రోడ్డు, గండి నుంచి దొండవాక, రాపాక తదితర గ్రామాలకు వెళ్లే రోడ్లలో ఈ పరిస్థితి ఉంది. ఈ రోడ్లలో కనీసం హెచ్చరిక బోర్డులు లేవు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

గ్రామాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ


ప్రత్తిపాడు: శరభవరంలో రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

ప్రత్తిపాడు, అక్టోబరు20(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా చెప్పారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని శరభవరం, చింతలూరు, ఒమ్మంగి గ్రామాల్లో రూ.50లక్షలు పైబడి నిర్మించే సిమ్మెంటు రహదారులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో సిమ్మెంటు రహదారులు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల కోసం కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో ఎంవీఆర్ కుమార్‌బాబు, జేఈ ప్రకాష్, టీడీపీ నాయకులు కొమ్ముల కన్నబాబు, అమరాది వెంకట్రావు, ఇళ్ళ అప్పారావు, మంతెన శ్రీను, జింకల ఫకీర్, కురందాస్ అప్పలరాజు, పల్లాగోపి, దాకారపు కృష్ణ పాల్గొన్నారు.

రౌతులపూడి: మండలంలోని ఎస్ఎస్‌పట్నం, పారుపాక, ఎస్.అగ్రహారం, లచ్చిరెడ్డిపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పర్యటించి సీసీ రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, టీడీపీ మండలాధ్యక్షుడు తమరాల సత్యనారాయణ, లాలం అప్పలనాయుడు, గుర్రం రాంబాబు, చిత్రారెడ్డి, ప్రసాద్, కోసూరి కృష్ణవర్మ, పడాల తిరుమలదొర, కిల్లాడ వరహాలు తదితరులు ఉన్నారు.

గ్రామాభివృద్ధికి పల్లె పండుగ

తొండంగి, అక్టోబరు 20: గ్రామాల అభివృద్ధికి అండగా పల్లె పండుగ నిలుస్తోందని టీడీపీ సీనియర్ నేత యనమల రాజేష్ అన్నారు. కోదాడ గ్రామంలో సీసీరోడ్లకు ఆయన భూమి పూజ చేశారు. గ్రామీణ రహదారులు ఛిద్రమై అధ్వానంగా తయారైన సమయంలో కూటమి ప్రభుత్వం ప్రకటించిన పల్లెపండుగ ద్వారా అన్నిగ్రామాల్లో పక్కారోడ్లు ఏర్పడుతున్నాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ మండలాధ్యక్షుడు కొయ్యా రామకేశవ, టీడీపీ మండలాధ్యక్షుడు చొక్కా అప్పారావు, తెలుగు యువత మండలాధ్యక్షులు బంటుపల్లి అన్వేష్ అరిగెల నర్శింహమూర్తి, బూర్తి సింహాచలం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'రైతులను ఆదుకోవాలి'


ప్రత్తిపాడులో మాట్లాడుతున్న పరిమి వెంకట రాఘవులు

ప్రత్తిపాడు, అక్టోబరు20(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా తుఫాన్‌లకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని భారతీయ కిసాన్ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పరిమి వెంకట రాఘవులు డిమాండ్ చేశారు. ప్రత్తిపాడు లయన్స్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం నిర్వహించిన పరిమి వెంకట రాఘవులు ముఖ్య అతిథిగా మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగ ప్రయోజనాలకు సంబంధించిన పనులను ప్రభుత్వం చేపట్టాలన్నారు. ధాన్యం సేకరణలో జరిగే ఇబ్బందులు, అవకతవకలను ప్రభుత్వం నివారించాలన్నారు. జిల్లాలో చెరువులు, కాల్వల్లో పూడిక తీతలు తీయించి వాటిని ఆధునీకరించాలని కోరారు. జిల్లా బీకేఎస్ అధ్యక్షుడు గోపు నారాయణమూర్తి మాట్లాడుతూ ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేయడం పట్ల ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ వ్యవసాయ సీజన్‌లో వరి కోతల సమయంలో ఉపాధి కూలీలను రైతులకు అనుసంధానం చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాసంశెట్టి రాజా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యల్లపు సూర్యనారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యులు ఎం.శ్రీధర్‌రెడ్డి ప్రసంగించారు. అనంతరం కాకినాడ జిల్లా బీకేఎస్ నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా రాసంశెట్టి రాజా, ప్రధాన కార్యదర్శిగా గట్టి అశోక్, కోశాధికారిగా కంపరపు నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులుగా జాజిమొక్కల ఈశ్వరరావు, పెదిరెడ్ల గంగాధర్, రాయపురెడ్డి, సత్యరఘురామ, కాజులూరు చక్రవర్తి, కాకిలేటి వీర్రాజు, మాసిన రామసాయి, కుంచే నాగేశ్వరరావును ఎన్నుకున్నారు. నూతన జిల్లా సంఘం కమిటీ సమావేశమై పలు తీర్మానాలను ఆమోదించారు.

అత్యధిక మెజార్టీ తీసుకొచ్చేలా పని చేయాలి

మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు


కార్యక్రమంలో మాట్లాడుతున్న యనమల

తుని రూరల్, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): త్వరలో జరగబోయే శాసనమండలి పట్టభద్రుల ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీ తీసుకొచ్చేవిధంగా కూటమి నాయకులు పని చేయాలని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు కోరారు. తేటగుంటలో టీడీపీ ఎమ్మెల్యే యనమల దివ్య క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ఎన్డీఏ భాగస్వామ్య పక్ష సమావేశం ఆదివారం జరిగింది. యనమల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్‌బాబు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కుసుమంచి శోభారాణి, కూటమి నాయకులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తల సమావేశంలో యనమల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో యువతకు ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. శాసన మండలి పట్టభద్రుల అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ను కూటమి నాయకులు, కార్యకర్తలకు పరిచయం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్‌బాబు, యనమల రాజేష్, ఎస్.లోవరాజు, చింతమనీడి అబ్బాయి, యినిగంటి సత్యనారాయణ, పోలిశెట్టి రామలింగేశ్వరరావు, కోడా వెంకటరమణ, పలక సోమేశ్వరరావు, గజ్జి అప్పలరాజు, పప్పు నవీన్, యాదాల రామకృష్ణ, వనపర్తి రాజా, చిటికెల శ్రీనివాసరావు పాల్గొన్నారు.


ధర్మవరంలో కళా ప్రదర్శన దృశ్యం

ఆకట్టుకున్న 'తాటకి వధ'


ప్రత్తిపాడు, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మవరం గౌరీశంకర్ల 88వ వార్షికోత్సవంలో స్థానిక కళాకారులు ప్రదర్శించిన తాటకి వధ కళాప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. సీతారామ వనవాస ఘట్టంలో వర్షాల వద్ద సీతారాములు గోదావరి నది ఒడ్డున సేద తీరుతున్న సమయంలో అరణ్యంలో మహర్షుల యజ్ఞయాదులను తాటకి ధ్వంసం చేయడాన్ని గుర్తించిన శ్రీరాముడు తాటకి వధించే సన్నివేశ ఘట్టాన్ని స్థానిక కళాకారులు ప్రదర్శించారు. శ్రీరాముడిగా పిట్టి మాణిక్యం, లక్ష్మణుడిగా అప్పికొండ విజయ్, విశ్వామిత్రుడిగా నానిపల్లి అప్పలస్వామి, తాటకిగా నానిపల్లి వెంకన్నబాబు మెప్పించారు. సీనియర్ కళాకారుడు సాయి సుబ్బారావు మేకప్ వేశారు.

వీధి దీపాల వెలుగేది?

ప్రజల కోసం ఏర్పాటు చేసిన వీధి దీపాలు వెలగడం లేదు. ప్రభుత్వ నిధుల తో ఏర్పాటు చేసిన వీటిని పట్టించుకునే వారు కరువయ్యారు. చీకటిలో ఎంతో ఉపయోగపడతాయి అనుకుంటే ఇవి సరిగ్గా వెలగకపోవడంతో ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో పలుచోట్ల వీధి దీపాల పరిస్థితిపై ఆంధ్రజ్యోతి ఆదివారం రాత్రి ప్రత్యేక పరిశీలన చేసింది.


ప్రత్తిపాడు మార్కెట్ సెంటర్‌లోని వేగులమ్మ గుడి వద్ద వెలగని లైట్లు


జగ్గంపేటలోని పద్మానగర్‌లో ప్రధాన రహదారిలో వెలగని లైట్లు


రౌతులపూడి ప్రధాన రహదారిలో వెలగని వీధి లైటు

పోలీసు అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుందాం


చింతూరు సబ్ డివిజను ఏఎస్పీ పంకజ్‌కుమార్ మీనా

చింతూరు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రజల కోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను నెమరువేసుకుందామని చింతూరు ఏఎస్పీ పంకజ్‌కుమార్ మీనా పేర్కొన్నారు. ఆదివారం ఏఎస్పీ పత్రికా ప్రకటన విడుదల చేశారు. సోమవారం (నేడు) పోలీసు అమరవీరుల దినం సందర్భంగా చింతూరులో పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఏఎస్పీ పేర్కొన్నారు. ఆమేరకు ప్రజలందరూ విరివిగా పాల్గొని ఆయా కార్యక్రమా లలో పాల్గొనాలట్సిందిగా ఆయన కోరారు. పాఠశాల లు కళాశాలల్లో వ్యాసరచన, డిబేట్ పోటీలు నిర్వహించనున్నట్లు ఏఎస్పీ తెలిపారు. అదే దశలో వివిధ క్రీడలు, వైద్య శిబిరం, రక్తదాన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన ఎర్కొన్నారు. విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు.

దోమ తెరలు పంపిణీ చేయాలి

ఎటపాక, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): తోటపల్లి, టీపీవీడు గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో దోమతెరలు పంపిణీ చేయాలని టీపీవీడు సర్పంచ్ మోసం రాజులు కోరారు. ఆదివారం ఆయన సమావేశంలో మాట్లాడారు. ఇటీవల వచ్చిన భారీ వర్షాలు, గోదావరి వరదల కారణంగా గ్రామాల్లో దోమలు స్వైర విహారం చేస్తున్నాయని, దోమల వ్యాప్తితో డెంగీ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధుల బారిన పడి ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారని చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి గ్రామాల్లో దోమతెరలు పంపిణీ చేయాలని కోరారు.

అంత్యక్రియల ఖర్చులకు సాయం అందజేత

ఎటపాక, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ఎటపాక మండలం, రాంగోపాలపురం గ్రామానికి చెందిన సవలం లక్ష్మయ్య ఆదివారం అనారోగ్యం కారణంగా మృతి చెందారు. మృతి విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర నాయకులు జామాల్‌ఖాన్, తన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.5వేల ఆర్థిక సాయా న్ని బాధిత కుటుంబానికి అందించారు. ఈకార్యక్ర మంలో మాజీ సర్పంచ్ వీరస్వామి, ఏడుకొండలు, కణితిమధు, వెంకన్న, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.